

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 202 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 18, జూన్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# మతం మారణాయుధం



కారణాలు లేకుండా మనుషుల ప్రాణాలు తీస్తున్నారు

మతం సాకుతో మనిషిని చంపే హక్కు ఇంకొకడికి ఎవరిచ్చారు

మతం పేరున దేవుళ్లను పూజించడం దీనికోసం కేవలం మనుషులను చంపడానికేనా !

ప్రభుత్వాల బరితెగింపు సహకారంతో మతోన్మాదులు రెచ్చగొట్టబడుతున్నారు

గోమాత పేరు మీద గోవధ చేస్తున్నది ఎక్కువ శాతం మత స్వార్థపరులే

ఒక్క కాన్పూర్ లోనే రోజుకు వేలకొలది గోవులు వధించబడుతున్నాయి

మతోన్మాదుల నేర చరిత్రలు ప్రభుత్వాలకు కన్నుల పండుగలా కనిపిస్తున్నాయి

ఫహల్గాం దాడులకు స్పందించిన మతోన్మాదులు మణిపూర్ అల్లర్లపై ఎందుకు స్పందించడం లేదు

సాటి మనిషిని మనిషిగా చూడలేని మతోన్మాదం దేవుని నమ్మడం అనేది పచ్చి అబద్ధం

మతోన్మాదులది నేర చరిత్రే... వాళ్ళని పెంచి పోషిస్తున్న నాయకులది నేరచరిత్రే...

డాక్టర్ బరిగెల శివ



**డాక్టర్ బరిగెల శివ**
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

మతం మనుషులను మృగాల్లాగా తయారు చేస్తుందని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా హెచ్చరించారు.ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా భారతదేశంలో మత స్వార్థం అనేది ముదిరిపోతుందన్నారు.మతం ముసుగులో మనుషులు మారణాయుధాలు చేతుల్లో పట్టుకొని చట్టాలను న్యాయస్థానాలను ఉల్లంఘిస్తూ ఇతర మతస్తులపై దాడులు చేస్తూ 'క్రూరంగా చంపుతుంటే మతం ముసుగులో మరణకాండను చూసి మతోన్మాదులు ఆనంద పడుతున్నారన్నారు.మతం మనిషిని చంపడానికే ఉంటే మనుషులు భూమ్మీద బతికేందుకు అన్నారు.స్వతంత్ర భారతదేశంలో ప్రతి మనిషి చట్టం పరిధిలో న్యాయస్థానాల పరిధిలో ప్రభుత్వాల పరిధిలో స్వేచ్ఛగా జీవించే హక్కు ఉన్నప్పుడు వాటిని శాసించే హక్కు మతం ముసుగులోని మనుషులకు ఎవరు కల్పించారన్నారు.దేశవ్యాప్తంగా ప్రభుత్వాలు పూర్తి వైఫల్యం చెందినందులవల్లనే మతం పేరు చెప్పుకొని దాడులు చేస్తున్నారని తీవ్రంగా హెచ్చరించారు.హిందూ ముస్లిం క్రైస్తవం ఏదైనా స్వేచ్ఛగా దేవుని ఆరాధించు కోవడం కోసమే ఉన్నాయి గాని వ్యాపారాలు చేసుకోవ డానికి కాదన్నారు.అన్ని మతాలు సాంప్రదాయాలకు విరుద్ధంగా కొనసాగుతుండడం బాధాకరమన్నారు. మనుషులపై స్వార్థ ప్రయోజనాల కోసం దాడులు చేసే మనవాదులను మతోన్మాద శక్తులను కట్టడి చేయడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయన్నారు.ఎవరి నమ్మకం ఎవరివిశ్వాసం ఎవరి గొప్పతనం వాళ్ళదైనప్పుడు మతాల పేర్ల మీద చివరకు జర్నలిస్టులను కూడా వదిలిపెట్టకుండా కుటుంబ సభ్యులను ఉచ్చరిస్తూ నానా బూతులు తిట్టే నీచమైన స్థితికి దిగజారిన వెధవలు భూమిపై ఎలా పుట్టారని సమాజం ప్రశ్నిస్తుందన్నారు.ఒకని హక్కును కాలరాసే ముందు మన జీవితాలు మన బ్రతుకులు మన మనస్సాక్షి సమాజానికి ఎంతటి అంకిత భావాన్ని కలిగి ఉన్నాయో వ్యక్తిగతమైన ఆత్మ పరీక్ష తీసుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా అల్లర్లను రేపుతూ ఇతర మతస్తులపై దాడులు చేయిస్తున్నది మాత్రం ముమ్మాటికి ప్రభుత్వా లేనన్నారు.తెలంగాణ ప్రాంతంలో ఆంధ్రవాసులు హైదరాబాదులో స్థిరపడిపోయి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పేరు చెప్పుకుంటూ తెలంగాణ రాష్ట్రంలో కూడా విచ్చలవిడి దాడులు చేస్తుండడం మతోన్మాద పిచ్చి పరాకాష్టకు చేరిందన్నారు.రెండు ప్రాంతాలుగా విభజింపబడిన తెలంగాణ ఆంధ్ర ప్రాంతాలు

- మిగతా 2లో..



## మహిళను చెట్టుకు కట్టేసి దాడి

సీఎం నియోజకవర్గంలో ఘటన

వివరాలు 4లో

## రాష్ట్ర అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్న బిఆర్ఎస్

పదేళ్ల అధికారంలో ఉండగా అప్పులు చేసి పోయారు

చిత కరెంట్ అప్పులు కూడా నెత్తిన వేశారు

డిమాండ్‌కు తగ్గకుండా విద్యుత్ సరఫరా చేశాం

భూపాలపల్లి జిల్లాలో పలు అభివృద్ధి పథకాలకు భట్టి శ్రీకారం

సౌర ఇద్యుత్ ప్రాజెక్టుల్లో మహిళలకు భాగస్వామ్యం: శ్రీధర్ బాబు



7

## బాబు సొంత నియోజకవర్గంలోనే సైకోల అరాచకం

రాష్ట్రంలో మహిళలకు కల్పిస్తున్న రక్షణ ఇదేనా

ఎక్స్ వేదికగా జగన్ విమర్శలు

2

## కేయూ అధికారులతో జై భీమ్ చైర్మన్



వీసి రిజిస్ట్రార్‌లతో ఆనంద పలకరింపులో జై భీమ్ చైర్మెన్,డీసీపీ దేవదాస్

2

వీసీ ఆచార్య ప్రతాపరెడ్డి రూపంలో విశ్వవిద్యాలయానికి మేలు జరగబోతుంది

పరిపాలన పట్ల పట్టున్న వీసి అభివృద్ధిపై అంచనాలు పెంచగలరు

సచివాలయంలో మర్యాదపూర్వక కలయికపై సర్వత్రా చర్చ

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# మతం మారణాయుధం

మొదటి పేజీ తరువాయి

మతాల ముసుగులో దాడులు ప్రేరేపిస్తుండడం విద్వాంసాలను సృష్టిస్తున్నప్పటికిని దాడులు చేస్తున్న వ్యక్తులు ఏ ప్రాంతానికి చెందినవారు దేనికోసం దాడులు చేస్తున్నారో ఇటు ప్రభుత్వాలు అటు పోలీస్ అధికారులు మరోవైపు న్యాయస్థానాలు ఏవి కట్టడి చేయలేకపోతున్నాయన్నారు.మతం ముసుగులో ఎన్ని రాజకీయాలు చేసినా మతం ముసుగులో ఎన్ని వ్యాపారాలు చేసినా మతం ముసుగులో ఎన్ని నీచాలకు పాల్పడిన మతం ముసుగులో ఎన్ని దాడులు చేసిన మతం ముసుగులో ఎంతమంది ప్రాణాలను బలికొన్న ప్రభుత్వాలకు పోలీసులకు పట్టింపు లేకపోతుండడం దేశవ్యాప్తంగా ఎంతటి భయాందోళనలను సృష్టిస్తుందో తెలిసిపోతుందన్నారు.మతం పేరు చెప్పుకొని వ్యాపారాలు చేస్తూ బ్లాక్మెయిల్లకు పాల్పడుతూ కేసుల పాలవుతూ జైల్ల ఫాలవుతూ పైకి సుద్దపూసల్లాగా ప్రవర్తిస్తుండడం అధికారం ముసుగులో దాగిన మత పిచ్చిని బయటపెడుతుందన్నారు.మతం మనిషిని మృగాన్ని చేస్తుందని మతం మనిషిని స్వార్ధపరులు చేస్తున్నారు మతం మనిషిని పిచ్చోన్ని చేస్తుందని మతం మనిషిని ఇంకో మనిషిపై దాడికి ప్రేరేపిస్తుందని మతం ఆస్తుల సంపాదనకు రెచ్చగొడుతుందని మతం రాజకీయ స్వార్ధాన్ని పోషిస్తుందని మతం మనుషులను నీచమైన స్థితికి దిగజారుస్తుందని సమాజంలో జరుగుతున్న అల్లరిలన్నీ క్షుణ్ణంగా వివరిస్తున్నాయన్నారు.భగవంతుని స్వరూపాన్ని భక్తితో ఆరాధించాలి గాని కుట్రతో దాడులతో ప్రాణాంతకాలతో సంపాదనతో వ్యాపారాలతో రాజకీయ లబ్ధితో కొనసాగించడం ప్రపంచంలోనే కొత్తరకమైన దైవభక్తిని చూస్తున్నామన్నారు.సర్వభూమి సృష్టిలో ఏ దేవుడైన ప్రజలకు ఒకటేనని మనుషులు విడగొట్టుకొని పూజిస్తూ ఆరాధించుకుంటున్న దేవుళ్ళ పేర్ల మీద దాడులు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.దైవత్వాన్ని కొనియాడుతున్న దేవుళ్ళ మధ్య వ్యత్యాసం లేనప్పుడు మనుషులకు ఎందుకు మతంమతంలోని భావాలను ప్రేరేపిస్తూ మూర?త్వాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు.నిజాయితీగా దేవుని నమ్మే వ్యక్తులు ఎంతటి నిస్వార్ధపరులుగా జీవిస్తారో ఋషులను మునీశ్వరులను తపస్వీలను ఖురాన్ భక్తులను క్రైస్తవ మత బోధకులను ఉదాహరణలుగా తీసుకోవచ్చునన్నారు.అన్ని వర్గాల ప్రజలు అన్ని వర్గాల మతస్తులు ఏకతాటి మీదుగా జీవించడం ఎంతో కష్టంగా కనబడుతుందన్నారు.నాడు తెలుగు రాష్ట్రాల విభజన జరగడం కోసం 14 ఏళ్ల పోరాటం జరిగితే నేడు విడిపోయిన రాష్ట్రాలు అభివృద్ధి పరంగా దూసుకుపోగలవని భావిస్తున్న తరుణంలో ప్రాంతాలవారీగా విడిపోయిన ప్రజలు మతాల ముసుగులో విచ్చలవిడి క్రూరత్వాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు.ప్రాంతాలు వేరైనా ప్రజల మధ్య స్నేహభావం సహృదయ సంబంధాలు పెంపొందించడానికి పనికిమాలిన స్వార్ధ ప్రయోజనాల కోసం భగవత్ స్వరూపాన్ని మతాల రూపంలో ఉపయోగించుకుంటూ ఉండడం మనకే మంచిది కాదన్నారు.దేవుని స్వరూపాన్ని ప్రకటించాలన్న ప్రచారం చేయాలని నిస్వార్ధమైనటువంటి జీవితం కలిగి ఉండాలి గాని మారణాయుధాలు చేతిలో పట్టుకొని పక్కవాళ్ళను హతమారుస్తామంటూ విచ్చలవిడి దాడులు చేస్తూ అక్కా చెల్లి కుటుంబ సభ్యులనే బేధం లేకుండా భయంకరమైన బూతులు తిడుతూ మతాలు ప్రచారం చేస్తాం అనడం ఏ దైవ గ్రంథంలో ఉందో ప్రపంచ మేధావులకే అర్థం కావడం లేదన్నారు.మతాలు వేరైనా భాషలు వేరైనా కులాలు వేరైనా జాతులు వేరైనా మానవులు అంతాఒకటేనని అందరిలో ప్రవహించేది ఒకే రక్తం అంటూ వివరించారు.భగవత్ స్వరూపం మనుషులను కేవలం రెండు జాతులుగా సృష్టించారని ఒకటి పురుష జాతి ఐతే రెండవది స్త్రీ జాతిగా సృష్టి ధర్మంలో సృష్టించబడినారని పేర్కొన్నారు.అలాంటి సృష్టి ధర్మపు సమాజంలో పోలీస్ అధికారుల ముందే గొడ్డును బాదినట్లు బాధితుంటే ప్రజాస్వామ్యం చట్టం రూపంలో మూగబోతుందన్నారు.తెలుగు రాష్ట్రాల్లో పెరిగిపోతున్న మతం మాఫియా ముఠాలను నిర్మూలించకపోతే సమాజం విచ్ఛిన్నమై చిన్నాభిన్నమై విపరీతమైన దాడులు పెరిగిపోగలవన్నారు.మతం పేరు చెప్పుకొని దాడులు చేసే వాళ్ళు ఎక్కువ స్థాయిలో గంజాయి డ్రగ్స్ కు అలవాటు పడి పాప పుణ్యం దేనిని పట్టించుకోకుండా కేవలం దాడులను ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని సామాన్లను టార్గెట్ చేసుకుంటూ రాజకీయాల అండతో రెచ్చిపోతున్నారన్నారు.కాన్పూర్ లో ప్రతిరోజు వేలకులది గోవులను వధిస్తూ ఉండగా మతోన్మాద శక్తుల ఆగడాలు ఆ ప్రాంతంలో ఎందుకు పనిచేయడం లేదన్నారు.సామాన్య ప్రజల ప్రాణాలతో చెలగాటాలాడుతున్న వితండవాదులు మత స్వార్ధపరులు గోవులతో వ్యాపారాలు చేస్తున్న కాన్పూర్ ప్రాంతవాసులను ఎందుకు పసిగట్టలేకపోతున్నారన్నారు.మన అనేవాడు ఎన్ని మోసాలు ఎన్ని పాపాలు ఎన్ని నీచాలుచేసిన పర్వాలేదు గానీ మంది అనేవాడు ఎంత నిజాయితీగా బ్రతికిన కులం ముసుగులో మతం ముసుగులో జాతుల ముసుగులో దంచికొడుతూ తరిమికొడుతూ నానా బూతులు తిడుతూ వాటన్నిటికీ బదులుగా దేవుని పేరు చెప్పుకుంటూ బ్రతుకుతుండడం భిక్షాటన కన్నా హీనమన్నారు.మతం ముసుగులో రాజకీయాలు చేస్తున్న రాజకీయ నాయకుల కండ్లు నెత్తికెక్కాక ప్రతికార చర్యలు ఇలాగే కొనసాగించబడతాయన్నారు.మతం పిచ్చిలో జీవిస్తుండడం సమాజ నాశనమే అన్నారు.అంతర్గతంగా వ్యాపారాల్లో ఆరితేరినోల్లే మతాలను రెచ్చగొడుతున్నారన్నారు క్రిమినల్ చరిత్ర కలిగిన నాయకులలో ఎక్కువ శాతం అధికార పక్షాలే ఉంటుండడం సమాజాన్ని మతాల ముసుగులో దాడులు ఉసిగొలుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటాలాడుతూ ఒబ్బం గడుపుకుంటున్నారన్నారు.నిజమైన రాజకీయవాది నిజమైన రాజకీయ నాయకుడు ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలుస్తూ ప్రజాస్వామ్యాన్ని బ్రతికిస్తూ రాజ్యాంగాన్ని రక్షిస్తూ నాయకునిగా వెలుగొందుతారన్నారు. ప్రస్తుత దినాల్లో వాటన్నిటికీ విరుద్ధంగా తక్కువ స్థాయి కులాలను టార్గెట్ చేసుకొని ఎక్కడపడితే అక్కడ ఎప్పుడు పడితే అప్పుడు మతం పేరున దాడులు చేస్తున్న చిల్లరగాళ్లను తరిమి తరిమి కొట్టాలని ప్రజాస్వామ్య వాదులకు పిలుపునిచ్చారు.పోలీస్ అధికారులు పట్టించుకోకపోవడం న్యాయస్థానాలు పట్టించుకోకపోవడం ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వీటన్నిటి మూలాన్నే మతం పేరున దాడులు చేయాలనే నీచపు ఆలోచన కొంతమంది వ్యక్తులకు కలుగుతుందన్నారు.చట్టం పరిధిలో అందరు సమానమే ఐనప్పుడు కొంతమంది చిల్లరగాలను పోలీసు అధికారులు ఎందుకు వదిలేస్తున్నారన్నారు.నిజానికి ప్రభుత్వాలు తలుచుకుంటే మతం ముసుగులో దాడులు చేసే చిల్లర వెధవలను కట్టడి చేయడం ఒక్కరోజుతో పని అన్నారు ఐనప్పటికీ సమాజంలో జరుగుతున్న మత అల్లర్లు మాతపరమైన దాడులు ప్రతివి రాజకీయ నాయకుల కనుసందల్లోనే కొనసాగించబడుతున్నాయని అందువల్లనే పోలీసులు సామాన్యుల రక్షించడంలో విఫలమవుతున్నారన్నారు.న్యాయస్థానాలు కూడా మతోన్మాదులను రక్షించే విధంగా అధికారానికి తలొగ్గుతున్నట్లుగా పలుచోట్ల జరుగుతున్న సంఘటనలు స్పష్టంగా వెల్లడిస్తున్నాయన్నారు.రక్షించేవాడు భక్షిస్తే ప్రజాస్వామ్యం పరిస్థితి ఏందంటూ గుండెల మీద చేయి వేసుకొని రాజకీయ నాయకులు పరిపాలన కొనసాగించాలన్నారు.ప్రజలను ఏ కోణంలో తక్కువ అంచనా వేయడానికి వీలులేదని అవకాశం వచ్చినప్పుడు పదింతలు రెట్టింపు వడ్డీతో సహా తిరిగి ఇవ్వగలరు జాగ్రత్త సుమీ అంటూ సూచనలిచ్చారు.

# కేయూ అధికారులతో జై భీమ్ చైర్మన్

**వీసి రిజిస్ట్రార్‌లతో ఆనంద పలకరింపులో జై భీమ్ చైర్మెన్,డీసీపీ దేవదాస్**

**వీసీ ఆచార్య ప్రతాపరెడ్డి రూపంలో విశ్వవిద్యాలయానికి మేలు జరగబోతుంది**

**పరిపాలన పట్ల పట్టున్న వీసి అభివృద్ధిపై అంచనాలు పెంచగలరు**

**సచివాలయంలో మర్యాదపూర్వక ం కలయుకపై సర్వత్రా చర్చ**

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

తెలంగాణ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయంలో కాకతీయ విశ్వవిద్యాలయ ఉపలపతి ఆచార్య ప్రతాప్ రెడ్డి.రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం పాలకమండలి సభ్యుడు డాక్టర్ చిరాజు గౌడ్ లను జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ మర్యాదపూర్వకంగా కలిసి ఒకరికొకరు చిరునవ్వుతో పలకరించుకున్నారు.సచివాలయ పోలీస్ సిబ్బంది సెక్యూరిటీ వింగ్ అధికారి డిసిపి దేవదాస్ డాక్టర్ బరిగెల శివ ఇరువురు వీసి రిజిస్ట్రార్లను అభినందించారు.ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అద్భుతమైన పరిపాలన అనుభవం కలిగిన ఆచార్య ప్రతాపరెడ్డి కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతిగా అభివృద్ధిని చేసి నిరూపించగలరని విశ్వాసం వ్యక్తపరిచారు.పేరుకుపోయిన సమస్యలనుపరిష్కరించడంలో తన నిష్ణాతను చూపించగలరన్నారు.వీసి స్వతహాగా వ్యక్తిగత సామర్థ్యంపై ఎక్కువగా ఆధారపడుతూ అంతర్గత అభివృద్ధిని అద్భుతంగా చేసి చూపించగలరని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏ విశ్వవిద్యాలయంలో చూసిన రాజకీయాలు ఎక్కువగా పేరుకుపోయినాయని వాటన్నిటిని తట్టుకుంటూ పరిపాలన కొనసాగించడం ప్రస్తుత వీసీలకు కష్టమైన పనైప్పటికీని కాకతీయ విశ్వవిద్యాలయ వీసి,రిజిస్ట్రార్లు విశ్వవిద్యాలయ విద్యా అకాడమిక్ పరిశోధనకు తగిన విధంగా దోహదపడగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన విశ్వవిద్యాలయ అధికారులు రానున్న కాలంలో డిపిఆర్(డీటెయిల్ ప్రాజెక్ట్



రిపోర్ట్)ఆధారంగా ప్రభుత్వం నుండి కావలసినన్ని నిదురు సేకరించుకొని,తెప్పించుకొని విశ్వవిద్యాలయాన్ని పూర్వ వైభవానికి తీసుకు రాగలరని గర్వంగా చెప్పారు.

# స్థానిక ఎన్నికలపై ఫీవర్

**పలకరింపులతో హాల్‌చల్**

**నిజామాబాద్,జూన్17(జై భీమ్ న్యూస్):**

బీసీ గణనకు సంబంధించి కమిషన్ల రిపోర్టులు ఆధారంగానే రిజర్వేషన్లు పెంచి లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. బహుశా జూలైలో స్థానిక ఎన్నికలు జరిగే ఛాన్స్ ఉందంటూ వార్తలు వస్తున్నాయి. 42శాతం బిసి రిజర్వేషన్లు ప్రకటించాలని బిఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. ఇవిప్రకటించి చిత్తశుద్ధి చాటుకోవాలని మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. రిజర్వేషన్లు ప్రకటించకుండా స్థానిక ఎన్నికలకు వెళితే ఊరుకోమని ఎమ్మెల్సీ కవిత హెచ్చరించారు. ఇకపోతే ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని బిఆర్ఎస్ భావిస్తోంది. స్థానిక ఎన్నికల్లో ఫుట్‌బాల్ ఆడుతామని కెటిఆర్ ప్రకటించారు. తుది ఓటర్ల జాబితాను అధికారులు ఇటీవల ప్రకటించారు. తాజాగా జిల్లాలో 14,35,214 మంది ఓటర్లుండగా పురుషులకన్నా 80,875 మంది మహిళా ఓటర్లు ఎక్కువ ఉన్నట్టు లెక్క తేలింది. మహిళల తర్వాత యువ ఓటర్లే కీలకం కానున్నారు. కొత్తగా ఓటు హక్కు పొందినవారు 26 వేల వరకు ఉన్నారు. మొత్తం ఓటర్లలో యువతీయువకులే దాదాపు సగం వరకు ఉన్నారు. కొత్త జాబితా ప్రకారం 18 నుంచి 39 ఏండ్ల మధ్య వయస్సున్న ఓటర్ల సంఖ్య 6, 96,014. దీంతో రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో మహిళలు, యువతే కీలకం కానున్నారు. దీంతో యువతలో కూడా సర్పంచ్ పదవులపై ఆశ కనిపిస్తోంది. పంచాయితీలతో పాటు వాటి పరిధిలోని 5,022 వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు చేశారు. బ్యాలెట్ బాక్స్ లతో పాటు పేపర్ బ్యాలెట్ రెడీ చేశారు. జిల్లాలో 31 మండలాలున్నాయి. పంచాయతీ ఎన్నికల తర్వాత ఈ మండలాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలన్నింటి లోనూ యువత, మహిళలే నిర్ణేతలు కానున్నారు. వారు ఎవరివైపు మొగ్గు చూపితే వాళ్లే అందలమెక్కే చాన్స్ఉందని అంటున్నారు. గత ఏడాది ఫిబ్రవరిలోనే సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసింది. జులైలో ఎంపీటీసీ, జడ్పీటీసీలు కూడా మాజీలయ్యారు.మున్సిపల్ కార్పొరేషన్లు, కౌన్సిళ్ల టర్మ్ పూర్తికానుంది. దీంతో రూరల్, అర్బన్ లోకల్ బాడీలకు వరుసగా ఎన్నికలు జరగనున్నాయి. కొత్తగా 15 గ్రామ పంచాయ తీలు ఏర్పడడంతో జిల్లాలో పంచాయితీల సంఖ్య 545 పెరిగింది. ఈ క్రమంలో జిల్లాలో అప్పుడే స్థానిక హడావిడి మొదలయ్యింది. ముఖ్యంగా పంచాయితీ సర్పంచ్ పదవులకు పోటీ చేసే వారంతా ఇప్పటి నుంచే గ్రామాల్లో కరచాలనాలు మొదలు పెట్టారు. పలకరింపులు చేస్తున్నారు. బాగున్నావా అని ఆత్మీయంగా చూస్తున్నారు. పెళ్లిళ్లు, పేరంటాల సందర్భంగా గ్రామాల్లో ఇదే సందడి కనిపించింది. వాడు సర్పంచ్‌కు పోటీ చేస్తున్నాడనే కామెంట్స్ కూడా బాగానే వినిపించాయి. ఇకపోతే జిల్లాలో మహిళా ఓటర్లు అధిక సంఖ్యలో ఉన్నారు. జిల్లా పరిధిలో ఐదు అసెంబ్లీ నియోజక వర్గాలతో పాటు బాన్సువాడ సెగ్మెంట్‌లోని కొన్ని మండలాలున్నాయి.

# బోద్ గయా బౌద్ధులకే చెందాలి

**మహాబోధి విగ్రహం మనకే దక్కేలాచట్టం రావాలి**

**క్రమశిక్షణకు మారుపేరు బౌద్ధ సంఘాలు**

**బుద్ధుని ఆలోచనలు ఆశయాలు దేశవ్యాప్తంగా కొనసాగించాలి**







**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

ఆల్ ఇండియా బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బీటీ (బోద్ గాయా టెంపుల్ ఆక్ట్ 1949 రద్దు కోసం జరుగుతున్న పోరాటంలో భాగంగా హైదరాబాదులో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్,ఆకాష్ లామా ఆల్ ఇండియా బుద్ధిస్ట్ ఫోరం జనరల్ సెక్రటరీ పాల్గొని మాట్లాడుతూ బౌద్ధ మతానికి అత్యంత పవిత్రస్థలమైన బోద్ గాయాలో మహాబోధి విగ్రహాన్ని బౌద్ధుల ఆధీనంలోనికి తీసుకురావడం కోసం బుద్ధిష్టులు చేయుచున్న పోరాటాలు విజయం సాధించాలని వాటికోసం దేశవ్యాప్తంగా బౌద్ధ సంఘాల ప్రతినిధులు ఐక్య ఉద్యమాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.1949లో ఏర్పడిన చట్టం మందిర పరిపాలన కోసం కమిటీ వేయబడగా ఈ కమిటీలో హిందూ బౌద్ధమత ప్రతినిధులు ప్రాతినిధ్యం వహిస్తూ కమిటీ చైర్మన్ మినహాయిస్తే ఎక్కువ సంఖ్యలో బౌద్ధులు ఉండే విధంగా ఏర్పాటు జరిగిందన్నారు.బౌద్ధులకు వ్యతిరేకంగా ఏర్పడిన ఈ చట్టం రద్దు కోసం శ్రీలంక థాయిలాండ్ జపాన్ వంటి బౌద్ధ దేశాలు కూడా అభ్యంతరాలు వ్యక్తపరిచయాని తెలిపారు. మహాబోధి మందిరంలో ఉన్నవిగ్రహాన్ని బౌద్ధులు ఆరాధించుకునే విధంగా కమిటీ నిర్ణయం చేసి చట్టాన్ని రూపొందించాలని తెలిపారు.క్రమశిక్షణకు అత్యంత మారుపేరుగా బౌద్ధ సిద్ధాంతాలు ఉంటాయని వాటిని శాసించడం కోసం స్వార్థపు రాజకీయాలు కొనసాగిస్తున్న బీహార్ పాలకులకు వ్యతిరేకంగా చట్టాన్ని రద్దు పరచడం కోసం దేశవ్యాప్తంగా ప్రపంచవ్యాప్తంగా బుద్ధిష్టులు బౌద్ధ సంఘ ప్రతినిధులు ఐక్యమై పోరాటాలు చేసుకుని మహాబోధి విగ్రహాన్ని కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉద్దీస్టు సంఘాల ప్రతినిధులుఅధిక సంఖ్యలో పాల్గొనగా తెలంగాణ రాష్ట్ర బుద్ధిష్ట సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ బరిగెల శివ పాల్గొన్నారు.

# జిల్లా జడ్జి డాక్టర్ కె పట్టాభిరామరావును మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా పాలనాధికారిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ స్నేహ శబరీష్ మంగళవారం జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జి డాక్టర్ కె పట్టాభిరామరావును మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా న్యాయస్థానాల సముదాయ భవనంలోని జిల్లా జడ్జి చాంబర్లో వారికి పూల మొక్కను అందించారు.జిల్లా స్థితిగతులపై, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలపై ఇరువురు కొద్దిసేపు చర్చించారు.

# బాబు సొంత నియోజకవర్గంలోనే సైకోల అరాచకం

**అమరావతి,జూన్ 17(జై భీమ్ న్యూస్):**

చంద్రబాబు సొంత నియోజకవర్గంలో మహిళపై పచ్చ సైకోల అరాచకంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు.. రాష్ట్రంలో మహిళలకు మీరు కల్పిస్తున్న రక్షణ ఇదేనా? అంటూ ప్రశ్నించారు. కుప్పంలో మహిళను చెట్టుకు కట్టేసిన ఘటనపై వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా స్పందించారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు ఇది నిదర్శనం అంటూ ధ్వజమెత్తారు.. 'మీ పాలనలో మహిళలకు లభిస్తున్న ఆత్మగౌరవం ఇదేనా?. సాక్షాత్తూ మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గం నారాయణపురం గ్రామంలో ఒక మహిళను చెట్టుకు కట్టేసి, హింసిస్తున్న ఘటన, మీ దుర్మార్గపు పరిపాలన ఫలితమే. తిమ్మరాయప్ప అనే కూలీ అప్పు చెల్లించలేదనే కారణంతో అతని భార్య శిరీషను మీ పార్టీ కార్యకర్త చెట్టుకు కట్టేసి, హింసించాడు. ఆమె బిడ్డలు రోదిస్తున్నా సరే కనికరం చూపలేదు, విడిచిపెట్టలేదు.

# సంపాదకీయం

## అప్పులు...కేసులు... దబాయింపులు !

ఉమ్మడి ఎపి రాష్ట్రాన్ని విడదీసిన తరవాత రెండు తెలుగు రాష్ట్రాల ఏర్పాటు లక్ష్యం నెరవేరిందా అంటే లేదనే చెప్పాలి. ఉమ్మడి ఎపికన్నా దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రం ఏర్పడ్డదే తమ అధికారం కోసం అన్నరీతిలో తెలంగాణలో దాదాపు పదేళ్ల పాటు టిఆర్ఎస్ లేదా బిఆర్ఎస్ రాజ్యమేలింది. ఐదేళ్లపాటు జగన్ కూడా ఎపిని సర్వనాశనం చేసి, అన్నింటా అవినీతిని జొప్పించారు. ఇలా దోపిడీ రాజ్యం నడిచింది. తెలుగు రాష్ట్రాల్లో దోపిడీని ప్రజలు పట్టించుకోకుండా పందేరాలకోసం పడిగాపులు కాస్తున్నారు. ఇక తెలంగాణలో అయితే ధనిక రాష్ట్రమంటూ అప్పులకుప్పను చేసింది. పథకాల పేరుతో డబ్బులు పందేరం చేసింది. కాళేశ్వరం పేరుతో లక్షకోట్లు గోదాట్లో పోసారు. ఇది పనికిరాని ప్రాజెక్ట్ అంటూ తాజాగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా వ్యాఖ్యానించారు. ఇది వయబుల్ కాదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి ఉపయోగం కన్నా నష్టం ఎక్కువగా కలిగించిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. దీనిపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఈ మేరకు నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ ఫీజిబిలిటీ లేనిదిగా బీజేపీ గతంలోనే చెప్పిందని, ఇప్పుడు కూడా సీబీఐ విచారణ కోరుతున్నామని తెలిపారు. గత బిఆర్ఎస్ పదేళ్ల కాలాన్ని పరిశీలిస్తే అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయి. కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, గొర్రెల పంపెంకం,చేపల పెంకం, రైతుబంధు, ఈ కార్ రేసు వంటివన్నీ అవినీతికి ఆలవాలంగా ఉన్నాయి. ఇందులో పెట్టిన డబ్బులన్నీ స్వార్థానికి వాడుకున్నారు. కోట్లల్లో అవినీతి జరిగింది. దీనిపై విచారణ కూడా సీరియస్‌గా సాగడం లేదు. ఏడాదిన్నరయినా ఫోన్ ట్యాపింగ్ సహా ఏ కూసూ తేలడం లేదు. ఇవన్నీ మరచిపోయి కెటిఆర్ సవాళ్లు విసురుతున్నారు. హరీష్ రావు విమర్శలు చేస్తున్నారు. కవిత ఒంటికాలు మీద లేస్తున్నారు. మా నాయనకు నోటీసులు ఇస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాము తప్ప ఇతరులు పాలనకు పనికిరారన్న రీతిలో వ్యాఖ్యలు చేస్తున్నారు. నిజానికి కేసులు పెడితే ధైర్యంగా ఎదుర్కోవాలి. నిజాయితీ నిరూపించుకోవాలి. కానీ నిగగ్గదీస్తున్నారు. ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారానికి సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సవాళ్లు విసురుతూ చట్టాన్ని అపహాస్యం చేస్తున్నారు. దమ్ముంటే లై డిటెక్టర్ పరీక్షలకు రావాలని సవాల్ చేస్తున్నారు. సిఎం రేవంత్‌ను లై డిటెక్టర్ పరీక్షకు రావాలని సవాల్ చేయడం ఆయన అసహనాన్ని తెలియచేస్తోంది. కుంభకోణం లేదు..లంబకోసం లేదు..లొట్టపీసు కేసు అంటూ అహంకారాన్ని ప్రదర్శిస్తున్నారు. పదేళ్లపాటు దర్జాగా పాలన సాగించి, దగా చేసిన నేతలు ఇవాళ సవాళ్లు విసురుతున్నారు. సవాళ్లు విసిరితే ఇక చట్టాలు ఎందుకు..? కోర్టులు ఎందుకో చెప్పాలి. ఫార్ములా కార్ రేసులో తప్పు చేయలేదని అంటున్నారు. తప్పు చేయకపోతే...నేరుగా 55 కోట్లు ఎందుకు తరలించారన్నదానికి సమాధానం చెప్పాలి. నీ ఇష్టం వచ్చినట్లుగా డబ్బులు విడుదల చేసే అధికారం ఎవరిచ్చారన్నది చెప్పాలి. విచారణకు హాజరు కావడానికి మందీ మార్బలాన్ని వెనకేసుకుని రావడం ఎక్కడి ప్రజాస్వామ్యమో చెప్పాలి. కెటిఆర్ విచారణకు వెళుతున్నారా లేక ..ఏదైనా విజయయాత్రకు వెళుతున్నారా చెప్పాలి. చేసిన తప్పులకు ప్రజాకోర్టులో ప్రజలు ఇప్పటికే శిక్షించారు. కెటిఆర్ విచారణకు వస్తుంటే దాదాపు 200 మంది పోలీసులు అక్కడ మోహరించాల్సి వచ్చింది. అటు, ఈడీ కార్యాలయం వద్ద అధిక సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు చేరుకోగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో వారి మధ్య వాగ్వాదం జరిగి తోపులాట చోటు చేసుకుంది. దీంతో అక్కడి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఫార్ములా ఈ రేస్‌లో వ్యవహారానికి సంబంధించి ఏసీబీ దర్యాప్తు చేస్తుండగా.. ఇందులో ఆర్బీఐ అనుమతి లేకుండా విదేశీ సంస్థకు నిదుల చెల్లింపుపై ఈడీ మరో కేసు నమోదు చేసింది. ఇదే కేసులో ఇప్పటికే అప్పటి పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్, హెచ్‌ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలను ఈడీ విచారించింది. కాగా.. ఏసీబీ తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ను కొట్టేయాలని కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించగా.. ఈ నిర్ణయాన్ని ఆయన సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. అయితే, ఈ పిటిషన్‌ను సైతం సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఇంత జరిగినా కెటిఆర్‌కు తాను చేసిన తప్పేంటో తెలియడం లేదని అనుకుంటే ఎలా. తప్పు చేయలేదని నటించినంత మాత్రాన తప్పులు ఒప్పులు కావు. హెచ్‌ఎండీఏ ఖాతా నుంచి విదేశీ సంస్థకు నిధుల బదిలీపై ఈడీ అధికారులు ఆరా తీస్తున్నారు. విదేశీ సంస్థకు రూ.45.7 కోట్ల బదిలీ వ్యవహారంపై కేటీఆర్‌ను ప్రశ్నిస్తున్నారు. ఇది కళ్లకు కనిపిస్తున్న నిజం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పెడుతున్న కేసులు ఘనతను తుడిచేయలేవని అంటున్నారు. 'హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేస్ నిర్వహణ అనేది మంత్రిగా తాను తీసుకున్న నిర్ణయాల్లో మంచిదని చెబుతున్నారు. ఆనాడు రేసర్లు అంతా హైదరాబాద్ వచ్చి నగరాన్ని కీర్తించారట. హైదరాబాద్ నగర బ్రాండ్ నాకు ముఖ్యం. పారదర్శకంగా రూ.46 కోట్లు బ్యాంక్ టు బ్యాంక్ విధానంలో చెల్లించిన తర్వాత అవినీతి ఎక్కడిది..? మనీ లాండరింగ్ ఎక్కడిది..?. ఒక్క రూపాయి కూడా వృథా కాలేదు. ప్రతి పైసాకి లెక్క ఉంది. ఫార్ములా ఈ రేస్ రద్దు వల్ల ప్రభుత్వ ఖజానాకు నష్టం జరిగింది అంటూ వితండవదం చేస్తున్నారు. ఎలాంటి అవినీతి జరగకున్నా కేసులు, కోర్టులంటూ రాజకీయ వేధింపులకు గురి చేస్తున్నారని చేస్తున్న వాదన ఆయన అమాయకత్వాన్ని చాటుతోంది. ఆయన ఇన్నాళ్లూ ఎలాంటి జ్ఞానం లేకుండా మంత్రిగా వెలగబెట్టారని అర్థం అవుతోంది. జగన్ కూడా ఎపిలో కూటమి విఫలం అయ్యిందని విమర్శలు మొదలు పెట్టారు. అప్పులు చేసి ఏం చేశారో చెబితే బాగుండేది. కానీ అలాకాకుండా అధికారం కోసం ఇప్పటి నుంచే తనవంతుగా ఎదురుదాడి యత్నాలకు శ్రీకారం చుట్టారు. రాజకీయ అవినీతిని విచారించేందుకు లోక్‌పాల్ లాంటి సంస్థలే శరణ్యం. ఈ దిశగా అడుగులు పడాలి. అప్పుడే దేశం బాగుపడుతుంది.

## తెలంగాణలో తప్పలు తడకగా కులగణన

**హైదరాబాబాద్,జూన్ 17(జై భీమ్ న్యూస్):**

తెలంగాణలో కులగణన తప్పుల తడకగా సాగిందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు.. సర్వే చేసే వారు మా ఇంటికే రాలేదు. బీసీల జనాభా ఎలా తగ్గింది? బీసీల్లో మైనార్టీలను చేర్చుడాన్ని భాజపా వ్యతిరేకించిందన్నారు. దీనిని గోరంతలు కొండంతలు చేసి మాట్లాడుతున్నారని మండిపడ్డారు.కాంగ్రెస్ అబద్ధపు హామీలతో ప్రభుత్వంలోకి వచ్చింది. కాంగ్రెస్‌లో జరిగిన అభివృద్ధి కన్నా రెండింతల అభివృద్ధి మోదీ 11 ఏళ్ల పాలనలో జరిగిందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. భాజపా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 40 ఏళ్ల కల.. పసుపు బోర్డు నిజామాబాద్‌కు వచ్చిందని, జనగణనతోపాటు కులగణన చేపట్టాలని మోదీ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. 'ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో విద్యార్థులకు కాలేజీలు సర్టిఫికెట్లు ఇవ్వట్లేదు. ప్రభుత్వ పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రావట్లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఎమ్మెల్యే సూర్యనారాయణ డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం అందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చి..ఎన్నికల సమయంలో నిబంధనలకు విరుద్ధంగా కొందరికి ఇళ్లు కేటాయించిందని భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్ గౌడ్ విమర్శించారు. 'తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో 2,700 ఇళ్లు కట్టారు.

# పశ్చిమాసియాలో మరింత ఉద్రిక్తత

**జీ7 సదస్సును వీడిన అమెరికా అధ్యక్షుడు**
**హుటాహుటిన స్వదేశం యూఎస్‌కు ట్రంప్**

**వాషింగ్టన్,జూన్17(జై భీమ్ న్యూస్):**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హడావుడిగా స్వేదశం బయలుదేరి వెళ్లారు. కెనడా వేదికగా జరుగుతున్న జీ7 వేదికను వీడి అమెరికాకు తిరుగు ప్రయాణం కావడంతో.. సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. టెహ్రాన్ గగనతలాన్ని పూర్తిగా అధీనంలోకి తీసుకొన్నామని ఇజ్రాయెల్ ప్రకటించిన వేళ.. ఈ పరిణామాలు చోటుచేసుకొన్నాయి. ఆ నగరవాసులు నివాసాలు ఖాళీ చేసి వెళ్లిపోవాలని ట్రంప్ స్వయంగా హెచ్చరికలు జారీ చేయడం దీనికి ఆజ్యం పోసినట్లైంది. ట్రంప్ హడావుడిగా సిట్యుయేషన్ రూమ్‌ను సిద్ధం చేయించి.. వాషింగ్టన్‌కు తిరిగిరావడంతో.. అమెరికా కూడా ఇరాన్ అణుకేంద్రాలను ధ్వంసం చేయడంలో ఇజ్రాయెల్‌తో చేతులు కలపనుందనే ప్రచారం జోరందుకుంది. ఇందుకోసం దాదాపు 20 అడుగుల పొడవుండే జీబీయూ-57 అనే భారీ బంకర్ బస్టర్ బాంబును వాడాల్సి ఉంటుంది. ఇది సుమారు 13,600 కిలోల బరువు ఉంటుంది. దీనిని కేవలం అమెరికాకు తురుపు ముక్క అయిన బి-2 స్పిరిట్ బాంబర్లు మాత్రమే ప్రయోగించగలవు. కొన్ని నెలల క్రితమే ఈ రకానికి చెందిన దాదాపు 5 యుద్ధ విమానాలను పశ్చిమాసియా సమీపంలోని డియాగో గార్సియా బేస్‌కు చేర్చింది. దీనికితోడు రీఫ్యూయలింగ్ ట్యాంకర్లు, ఇతర యుద్ధ విమానాలు, ఆయుధాలను అమెరికా పశ్చిమాసియాకు తరలిస్తోంది. అమెరికా విమాన వాహక నౌక యూఎస్ఎస్ నిమిట్జ్ కూడా ఇప్పటికే ఈ దిశగా బయల్దేరింది. ఓ పోర్టు విజిట్‌ను కూడా రద్దు చేసుకొని ఇది పశ్చిమాసియాకు ప్రయాణం కట్టడం గమనార్హం. దీంతోపాటు డెస్ట్రాయర్లు ఇతర సహాయక నౌకలు కూడా వస్తున్నాయి. బ్రిటన్ కూడా తన ÷టైర్‌జెట్లను మోహరిస్తోంది. అమెరికా కూడా ఇజ్రాయెల్‌తో కలిసి యుద్ధం చేస్తుందన్న ప్రచారంపై ప్రముఖ వ్యాఖ్యాత టకర్ కార్లసన్ ట్రంప్‌ను విమర్శించారు. దీనికి అమెరికా అధ్యక్షుడు తనదైనశైలిలో స్పందిస్తూ 'ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉండకూడదు అన్న విషయాన్ని ఎవరైనా ఆ టకర్ కార్లసన్‌కు వివరించండి' అని వెటకారంగా చెప్పడం గమనార్హం. దీంతోపాటు సోషల్ మీడియా పోస్టులో కూడా ఇరాన్‌కు అణ్వాయుధం అందదు అని ట్రంప్ తేల్చిచెప్పారు. దీంతో ఆ దేశ అణు కేంద్రాలపై అమెరికా దాడి జరపొచ్చనే ప్రచారానికి బలం చేకూరుతోంది. మరోవైపు, ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం గురించి ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ చేసిన వ్యాఖ్యలను ట్రంప్ ఖండించారు. 'నేను జీ7 సదస్సును ఎందుకు వీడుతున్నానో మేక్రాన్ తప్పుగా అర్థం చేసుకున్నారు. నేను వాషింగ్టన్ ఎందుకు వెళు న్నానో ఆయనకు తెలియదు. కాల్పుల విరమణ ఒప్పందం గురించి కాదు.. అంతకంటే పెద్దదే జరగబోతోంది' అని ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో పోస్ట్ పెట్టారు. ఇకపోతే ఇరాన్‌లోని అణుకేంద్రాలు పెద్దగా దెబ్బతినలేదని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ అధిపతి రఫాలే గ్రూసీ వెల్లడించారు. శుక్రవారం చేసిన దాడులు మినహా మిగిలినవి పెద్దగా వీటిపై ప్రభావం చూపలేదనే అభిప్రాయం వ్యక్తంచేశారు. నతాంజ్‌లోని భూగర్భ అణుశుద్ధి కేంద్రంపై పెద్దగా వీటి ప్రభావం లేదని పేర్కొన్నారు. విద్యుత్తు సరఫరా అంతరాయాలు వంటివి చోటుచేసుకొని మొత్తం 15,000 సెంట్రిఫ్యూజ్‌లు దెబ్బతిని ఉండొచ్చన్నారు. అంతేకానీ ఇవి ధ్వంసమై ఉంటాయని తాము అనుకోవటం లేదని వెల్లడించారు. నతాంజ్, ఫార్డో అణు కేంద్రాలు భూగర్భం లో లోతుగా నిర్మించారు. వీటిని పేల్చేయాలంటే అత్యంత భారీ శ్రేణికి చెందిన జీబీయూ-57 బంకర్ బస్టర్ బాంబులు అవసరం. అవి అమెరికా వద్ద మాత్రమే ఉన్నాయి. ఇరాన్‌లోని ఫార్డో అణుకేంద్రంలో యురేనియంను 60 శాతం శుద్ధి చేయగలరు. ఇది అణుబాంబులు తయారీ చేయడానికి అవసరమైన దానికి చాలా సమీపంలో ఉన్నట్లే లెక్క. 2023లో అంతర్జాతీయ అణుశక్తి సంస్థ ఈ కేంద్రంలో 83.7శాతం శుద్ధి చేసిన యురేనియంను గుర్తించింది. అణుబాంబుకు అవసరమైన 90 శాతానికి ఇది చాలా దగ్గరగా ఉంది. ఫార్డో కేంద్రాన్ని ఓ పర్వతం లోపల సొరంగాలు చేసి నిర్మించారు. ఇక్కడ 3,000 సెంట్రిఫ్యూజులు ఉన్నట్లు అంచనా. దీనిని సాధారణ బాంబులు ధ్వంసం చేయలేవు. ఇరాన్ నుంచి అణుబాంబు తయారీని దూరం చేయాలంటే దీనిని ధ్వంసం చేయడం అమెరికా, ఇజ్రాయెల్‌కు చాలా ముఖ్యం.



# పశ్చిమాసియా యుద్ధ వాతావరణం

**చమురు ధరలపై తీవ్ర ప్రభావం**
**మరింతగా పెరగనున్న రూపాయి మారకం**

**న్యూఢిల్లీ,జూన్17(జై భీమ్ న్యూస్):**

పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా చముఉ ధరలు పెరిగే ప్రమాదం ఉంది. అందేకాకుండా డాలర్ మారకం కూడా పెరిగే ప్రమాదం ఉంది. అలాంటి సంకేతాలు కూడా అందుతు న్నాయి. ఇరాన్ కనుక పట్టుదలకు పోతే చమురు రవాణాకు తీవ్ర ప్రమాదం ఏర్పడే అవకాశాలు మెండుగా ఉ న్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే ఆర్థిక మందగమనం, ద్రవ్యోల్బణం, రూపాయి పతనం ఇప్పుడు దేశాన్ని కుదిపేస్తున్నాయి. వీటి ప్రభావం ధరలపై పడుతోంది. తద్వారా సామాన్యుడు విలవిల్లాడుతున్నాడు. సజావుగా ఉన్నప్పుడే దిద్దుబాటు చర్యలు ఉంటాయా అన్నది అనుమానంగానే ఉండేది. ఇప్పటికే ధరలు అదుపులోకి రావడం లేదు. నిరుద్యోగం తీరడం లేదు. రూపాయి విలువను కాపాడే ప్రయత్నాలు జరగడం లేదు. నేలవిడిచి సాము చేస్తున్న చందంగా కేంద్రం చర్యలు ఉంటున్నాయి. నిజానికి చైనాను చూసి మనం ఎంతో నేర్చుకోవాల్సి ఉంది. అధిక జనాభాను ఉపయోగించుకుని వస్తూత్పత్తిని పెంచుకుని ప్రపంచ మార్కెట్ పెంచుకునే ప్రయత్నాలు చేయడం లేదు. అలాగే గత పదేళ్లుగా మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఏనాడూ రూపాయిని నిలబెట్టే ప్రయత్నాలు చేయలేదు. అందుకే డాలర్ ముందు రూపాయి తేలిపోతోంది. రోజురోజుకూ విలువ కోల్పోతూ తన రికార్డును తానే బద్దలుకొడుతోంది. ఇటీవల రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే..రూ. 87కు చేరువలో ఉంది. సమీపకాలంలో రూపాయి విలువ మరింత పతనం కావచ్చునని ఆర్థికవేత్తలు అంచనావేస్తున్నారు. చమురు ధరలు పెరిగితే ఇది మరింత పతనం కావచ్చు. పశ్చిమాసియా ఉద్రిక్తతలు ఇదే సూచిస్తున్నాయి. అయినా ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ మాత్రం కొత్తంగా ఏయే పన్నులు వేయవచ్చో..వేటిని జిఎస్టీ కిందకు తీసుకుని రావవచ్చో అన్న ఆలోచనలో ఉన్నట్లుగా ఉంది. యూపిఎ పేమెంట్లపై సర్‌ఛార్జ్ విధిస్తారన్న వాదనలు బలంగా ముందుకు వచ్చాయి. కానీ తీవ్ర విమర్శలు రావడంతో..అలాంటిదేమీ లేదని సమాధానం వచ్చింది. 2014లో ఎన్నికల ప్రచారంలో నరేంద్ర మోదీ రూపాయి పతనం గురించి చేసిన వ్యాఖ్యలు అందరూ గుర్తుకు తెచ్చుకోవాల్సిన తరుణమిది. దేశ రక్షణ గురించి గానీ,రూపాయి పతనం గురించి గానీ మన్మోహన్‌సింగ్ ప్రభుత్వానికి పట్టింపు లేదని మోదీ అప్పట్లో ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఆయనతో పాటు, ఆయన ప్రధాని కావాలని కోరుకున్న ప్రముఖులంతా రూపాయి పతనం మీద చేసిన వ్యాఖ్యలు అప్పుడే మరచిపోలేం. ఎందుకంటే రూపాయి పతనం అప్పటి కన్నా వేగంగా పతనం అవుతోంది. అప్పట్లో రూపాయి గురించి గుండెలు బాదుకున్న వారంతా ఇప్పుడు ఎందుకో నోరువిప్పడం లేదు. ఇప్పుడు రూపాయి పతనం ఎంతగా పడిపోతున్నా ఎందుకనో మన మౌనముని మోడీ మాత్రం నోరు విప్పడం లేదు. మన్మోహన్ సింగ్‌ను మౌనముని అంటూ దెప్పి పొడిచిన మోడీ ఇప్పుడు తాన అతిపెద్ద మౌనమునిగా మారారు. రూపాయి విలువ దారుణంగా పడిపోవడంతో ఆర్థిక నిపుణుల్లో ఆందోళన నెలకొంది. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా దిద్దుబాటు చర్యలేవీ ఫలితాలు ఇవ్వడం లేదు. మార్కెట్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. మోదీ ప్రభుత్వానికి ఈ విషయమే పట్టని.. ఫలితంగా పతనంలో రూపాయి కొత్త రికార్డులు సృష్టించడం ప్రారంభమైంది. రూపాయి విలువ తగ్గిపోతోంది కాబట్టి మన జేబులో డబ్బు ఎక్కువగా ఖర్చు చెయ్యాల్సి వస్తోంది. అందువల్ల దిగుమతులపై సుంకాలు విధిస్తే సరిపోతుందన్న భావనలో మోడీ ప్రభుత్వం ఉంది. ఇదొక్కటే సరిపోదు. మనదేశ ఎగుమతులు పెరగాలి. మన మార్కెట్ పెరగాలి. మన వస్తువులు ప్రపంచాన్ని తాకాలి. అప్పుడే రూపాయికి బలం చేకూరుతుంది. మేకిన్ ఇండియా నినాదంగా మారడంతో వస్తూత్పత్తి పడిపోయింది. కార్మికులు పనులు లేకుండా పస్తులు ఉంటున్నారు. అందుకే గత పదేళ్ళలో డాలర్‌తో రూపాయి మారకపు విలువ 25 శాతం పతనమైంది. అప్పట్లో నెలకు రూ.10వేలు సంపాదించేవారు సంసరాన్ని ఈడ్చుకుని వచ్చేవారు. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో నెలకు దాదాపు రూ.50వేల దాకా సంపాదించాలి. ఆ స్థాయిలో సామాన్యుల వేతనాలు పెరుగుతున్నాయా అంటే లేదు. కాబట్టి రూపాయి పతనం వల్ల నష్టపోతున్నది పేదలు, మధ్య తరగతివారు, సామాన్యులే. పదేళ్ల కిందట ఒక డాలర్ కోసం మనం 63 రూపాయలు చెల్లించాల్సి వచ్చేది. మరి ఇప్పుడు 87 రూపాయలు చెల్లించాల్సి వస్తోంది. దీంతో విదేశాలకు వెళ్లే విద్యార్థులకు చదువులు భారంగా మారాయి. ఇదివరకు కూరగాయలు కొంటే 100 రూపాయలకి సంచినిండేది, ఇప్పుడు 500 రూపాయలు పెట్టినా నిండట్లేదు. ఒక్క కూరగాయలే కాదు, ఇంట్లో వాడే ప్రతీ నిత్యావసరం ధరా పెరుగుతూనే ఉంటుంది. పప్పుల ధరలు 250కి కిలోగా ఉన్నాయి. యుద్ధభయాలు ఇలాగే ఉంటే ధరలు మరింత పెరగడం ఖాయం. రూపాయి పతనం వల్ల పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు బాగా పెరుగుతాయి. మనం విదేశాల నుంచి చమురును ఎక్కువగా కొంటున్నాం, భారీగా చెల్లింపులు జరుపుతున్నాం కనుక విలువ ప్రభావం ఇక్కడ అధికంగా ఉంటుంది. చమురు రవాణా ఆగిపోతే మన అసవరాలకు ఎక్కువ మొత్తం వెచ్చించాల్సి రావచ్చు. కోడిగుడ్డు ఒక రూపాయి నుంచి గత సంవత్సరం 5 రూపాయలు అయ్యింది. ఈ సంవత్సరం 7 రూపాయలు అయ్యింది. కోళ్ల దాణా, కరెంటు ఖర్చు, కూలీ వేతనాలు, నిర్వహణ ఖర్చులు, రవాణా ఖర్చులు ఇలా అన్నీ పెరుగుతూ గుడ్డు ధర కూడా పెరిగింది. ఇలా ఒకదానిపై ఒకటి ఆధారపడుతూ ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఇప్పటికైనా బలమైన అడుగులు పడకపోతే, భారతదేశం మరింతగా నష్టపోవడం ఖాయం. మన ఎగుమతులను, ఉత్పాదకత సామర్థ్యాలను పెంచుకోవాల్సిన అవసరం ఉన్నది. ఉద్యోగ కల్పన, మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలి. దీంతో ఉత్పత్తి పెరిగి ఎగుమతుల ద్వారా విదేశీ మారక ద్రవ్యం ఆర్జించి రూపాయి స్థిరీకరణ చేయవచ్చు. దేశీయంగా ఎలక్ట్రానిక్స్ సంస్థలు నెలకొల్పి, ఉన్నవాటి సామర్థ్యాన్ని ఉత్పత్తిని పెంచి దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించాలి. దిగుమతుల్లో ప్రముఖపాత్ర వహిస్తున్న ఇంధన అవసరాల కోసం దేశీయ సంస్థల్ని పురికొల్పి, ఎక్కువ ఉత్పత్తిని సాధించాలి. ప్రత్యామ్నాయ ఇంధన వనరుల ఉత్పాదకతను పెంచడం ద్వారా స్వయం సమృద్ధి సాధించాలి. మనకు సహజవనరులతో పాటు, మానవ వనరులు విశేషంగా ఉన్నాయి. వాటిని ఉపయోగించుకుని వస్తూత్పత్తని పెంచుకుంటే తప్ప ముందుకు సాగలేం.

# ట్రంప్ తీరుతో అమెరికాలో అనిశ్చితి

**ఇప్పటికీ తేరుకోలేక పోతున్న భారత విద్యార్థులు**

**వాషింగ్టన్,జూన్17(జై భీమ్ న్యూస్):**

హెచ్1బి వీసాలను ఆసియావాసులు దుర్వినియోగం చేస్తున్నారనీ ఉన్నత చదువుకోసం వచ్చి ఉద్యోగాలను ఎగరేసుకుపోతున్నారనీ ప్రస్తుతం అమెరికాలో చెలరేగిపోతున్న విమర్శల వెనుకా మెజారిటీ శ్వేత జాతీయవాద విపరీత పోకడ వెల్లడవుతోంది. అమెరికన్ల ఉద్యోగాలను కొట్టేస్తున్నారన్న విమర్శ ఆసియావాసులను ప్రస్తుతం సంక్షోభంలోకి నెడుతోంది. దీనికితోడు ఏరివేత కార్యక్రమాలు, ఆంక్షలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. ఆందోళనలు వస్తున్నా ట్రంప్ లెక్క చేయడం లేదు. లాస్‌ఎంజిల్స్ ఆందోళనలను సైన్యంతో అణిచివేయించారు. చదువు ముగిసిన తర్వాత ఉద్యోగాలు చేసే కాలాన్ని బాగా తగ్గించాలనే డిమాండు ఊపందుకుంటోంది. ఇది జరిగితే బాగా నష్టపోయేది భారతీయులే. లక్షలు ఖర్చుపెట్టి అమెరికాలో చదువుతున్న మొత్తం విదేశీ విద్యార్థుల్లో 25 శాతం పైగా భారతీయులే ఉన్నారు. అభివృద్ధిచెందిన దేశాల్లో పలుచోట్ల జనాకర్షణ, ఉన్మాద నినాదాలతో ఓట్ల రాజకీయాల్లో పైచేయి సాధిస్తున్న నేతల్లో విపరీత జాతీయవాద పోకడలు లేని వాళ్లను వేళ్లమీద లెక్కపెట్టొచ్చు. ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతుల చేపట్టాక ఈ విపరీతం మోతాదు బాగా మించిపోతోంది. వలసదారులకు, శరణార్థులకు సురక్షిత ప్రదేశంగా ఉన్నప్పుడే అమెరికా ఘనత గొప్పగా ఉంటుందని కెన్నడి ప్రగాఢంగా చెప్పారు. పౌరహక్కుల చట్టమే లేకపోతే ప్రజాస్వామ్యం గురించి, సమన్యాయపాలన గురించి, పౌరసమానత్వం గురించి ప్రపంచానికి నీతులు చెప్పే నైతిక అర్హతే అమెరికాకు ఉండేది కాదు. అవకాశాల సీమగా ఇప్పటికీ అమెరికాను పరిగణిస్తూ ప్రతి ఏటా దాదాపు లక్షల మందికి పైగా ప్రజలు అక్కడికి వెళుతున్నారు. 2021-24 మధ్య సగటున ఏడాదికి 24లక్షల మంది అక్కడికి చేరుకున్నారు. 1965 నుంచి చూస్తే క్రమేపీ లాటిన్ అమెరికా, ఆసియా నుంచి అమెరికాకు వెళ్లే వారి సంఖ్య బాగా పెరిగింది. మొత్తం వలసదారుల్లో 50 శాతం వారే ఉన్నారు. ఇంతగా వెళుతున్న వారందరికీ అక్కడ సమభావనతో సమాజంలో స్వాగతం లభిస్తోందనీ ఇప్పటికీ చెప్పలేం. ఎన్నోరూపాల్లో శ్వేతజాతి ఆధిక్యతా ధోరణులు ఎదురవుతున్నాయి. వలసల చరిత్రలోని విషాదాలనూ రాజకీయాలనూ జాతి ఆధిక్యతా ధోరణులనూ తెలుసుకుంటేనే ఈనాటి ట్రంప్ విధానాల నేపథ్యమూ అర్థం అవుతుంది. అమెరికా ఆధిక్యతకూ శ్వేతవర్గానికీ పెద్దపీట వేయాలనే తర్కానికీ ట్రంప్‌తో మళ్లీ ఊపు వచ్చినా దాని మూలాలు ఇప్పటివి కావు! ఆధిపత్య భావజాలాలపై ఆధారపడిన జాతీయవాదాలు ఎక్కడైనా నిలువరించాల్సిందే.

# రక్తదాత సుఖీభవ అవార్డు - 2025 అందుకున్న వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ స్విమ్మర్ రాజు

**బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు)**

**హర్షం వ్యక్తం చేస్తున్న పలువురు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

వరల్డ్ బ్లడ్ డోనర్స్ డే సందర్భంగా 15 జూన్ 2025 ఆదివారం రోజున టౌన్ హాల్, పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ - నెల్లూరు వ్యవస్థాపక అధ్యక్షులు కె. మురళి మోహన్ రాజు ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో అత్యధికంగా రక్తదానం చేసిన వారికి, అదేవిధంగా రక్తదానం పై అవగాహన కల్పిస్తూ, అత్యధికంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసిన రక్తదాతలకు " రక్తదాత సుఖీభవ అవార్డు - 2025 పేరుతో అవార్డులు ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలో, వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో సిటీ ఆర్మ్ రిజర్వు ఏ.ఆర్ 2009 బ్యాచ్ (వరంగల్ సిటీ గార్డ్)లో పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వరంగల్ జిల్లా, ఖానాపురం మండలం, రాగంపేట గ్రామానికి చెందిన కన్నె కుమారస్వామి - రమనీల దంపతుల పెద్ద కుమారుడు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు). నేను 2005వ సంవత్సరం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఖానాపురం లో ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ చదువుకుంటున్న రోజులలో 28 ఆగష్టు 2005 రోజున ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయం వరంగల్ లో మొట్ట మొదటి సారి రక్తదానం చేయడం జరిగింది. రక్తం దొరకకుండా ఎవరు ఇబ్బంది పడొద్దు. ఎవరు కూడా రక్తం దొరకకుండా చనిపోకూడదు అనే ముఖ్య ఉద్దేశంతో "రక్తదాన చైతన్య యుద్ధంలో నేను సైతం అంటూ" నేను ఈ రక్తదాన చైతన్య కార్యక్రమాలు ప్రారంభించడం జరిగింది. 2005 సంవత్సరం నుండి నేను ఇప్పటి వరకు 37సార్లు (ఓ పాజిటివ్) రక్తదానం చేయడం జరిగింది. 2005 సంవత్సరం నుండి యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా నేను 5 రాష్ట్రాలు (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఢిల్లీ, హర్యానా) రాష్ట్రాలలో (వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా) 1,00,000 మందికి పైగా యువత కు రక్తదానం పై అవగాహన కల్పించడం జరిగింది. గత 20 సంవత్సరాలుగా వివిధ అత్యవసర సమయంలో ఉన్నవారికి 18,154 మందికి, రక్తదాతల సహకారంతో ఉచితంగా రక్తాన్ని అందించడం జరిగింది. అత్యవసర సమయంలో ఉన్న వారికోసం మరియు తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఇప్పటి వరకు 71 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. కరోన (కోవిడ్ - 19) అత్యవసర సమయంలో ప్లాస్మాదానం పై అవగాహన కల్పించి 235 మందికి ప్లాస్మా అందించడం జరిగింది. ఇందులో భాగంగా రక్తదాన చైతన్య యుద్ధంలో నేను సైతం అంటూ గత 20 సంవత్సరాలుగా రక్తదానం పై యువతకు అవగాహన కల్పిస్తున్న వరంగల్ పోలీస్ కానిస్టేబుల్, బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) అవార్డుకి ఎంపిక అవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇచ్చిన అందే శ్రీనివాసులు, షేక్ రియాజ్ భాష, కరెస్పాండెంట్ చిల్లర శశిధర్, లయన్ డాక్టర్ ఎస్.రామచంద్రరావు, డాక్టర్ నటరాజన్, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కె. మురళి మోహన్ రాజు గారి చేతుల మీదుగా "రక్తదాత సుఖీభవ అవార్డు - 2025" శాలువా, పూలమాల, మొమెంటో, కిరీటదారణతో ఘనంగా సత్కరించారు. ఈ అవార్డును రక్తదాతలకు అంకితం అందిస్తూ, అదేవిధంగా ఈ సందర్భంగా నాకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ నన్ను ప్రోత్సహిస్తున్న నా యొక్క కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, వరంగల్ పోలీస్ శాఖకు, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులకు, రక్తదాతలకు నా యొక్క ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.




# మహిళను చెట్టుకు కట్టేసి దాడి

**సీఎం నియోజకవర్గంలో ఘటన**

**కుప్పం (చిత్తూరు), జై భీమ్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో ఒక మహిళను చెట్టుకు కట్టేసి బహిరంగంగా అవమానించి, దాడి చేశారు. రుణం తిరిగి చెల్లించే విషయంలో ఈ సంఘటన జరిగింది. నిందితుడిని మునికన్నప్పగా, బాధితురాలి పేరు శిరీషగా గుర్తించారు. శిరీష భర్త తిమ్మరాయప్ప మూడేళ్ల క్రితం మునికన్నప్ప నుండి రూ. 80,000 అప్పు తీసుకున్నాడు. అప్పు తిరిగి చెల్లించకపోవడంతో, తిమ్మరాయప్ప శిరీషను, పిల్లలను చెల్లించే భారాన్ని వారిపై వదిలేశాడు. శిరీష తన పిల్లలను పోషించడానికి మరియు అప్పు తిరిగి చెల్లించడానికి దినసరి కూలీగా పనిచేసింది, కానీ చెల్లింపులో ఆలస్యం అయినందుకు మునికన్నప్ప ఆమెను చెట్టుకు కట్టేసి బహిరంగంగా అవమానించాడు. ఆమెపై కూడా దాడి చేశాడని ఆరోపణలు ఉన్నాయి. సోమవారం మధ్యాహ్నం శిరీష రోడ్డుపై నడుచుకుంటూ వెళు తుండగా మునికన్నప్ప ఆమెను అసభ్యకరమైన పదజాలంతో దూషించి చంపేస్తానని బెదిరించాడు. ఆపై అతను ఆమెను బలవంతంగా లాగి, వేప చెట్టుకు కట్టేసి, శారీరకంగా దాడి చేశాడని సమాచారం. ఈ సంఘటనను తమ ఫోన్లలో రికార్డ్ చేయడానికి ప్రయత్నించిన గ్రామస్తులపై మునికన్నప్ప కూడా దాడి చేశాడని సమాచారం. స్థానికులు వెంటనే కుప్పం పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు బిఎన్ఎస్ యొక్క సంబంధిత విభాగాల కింద కేసు నమోదు చేశారు. కేసు నమోదు చేసిన వెంటనే, పోలీసులు మునికన్నప్పను అరెస్టు చేశారు. ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు తన నియోజకవర్గంలో జరిగిన ఈ సంఘటనను తీవ్రంగా పరిగణించారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్‌తో దీనిపై సీఎం చర్చించారు. ఇలాంటి అమానుష చర్యలు మళ్లీ ఎప్పుడూ జరగకుండా చూసుకోవాలని పోలీసులను ఆదేశించాను. బాధితురాలి కుటుంబానికి పూర్తి మద్దతు అందించాలని జిల్లా అధికారులను ఆదేశించానని సీఎం అన్నారు. "ఇది తీవ్రమైన అన్యాయం. నిందితుడిపై కఠినమైన చట్టపరమైన పరిణామాలను తీసుకుంటాం. మహిళలపై ఇలాంటి క్రూరత్వాన్ని మేము సహించము" అని ఆయన అన్నారు. హోంమంత్రి వంగలపూడి అనిత, టీడీపీ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఈ సంఘటనపై స్పందించారు. హోంమంత్రి వీడియో కాల్ ద్వారా బాధితురాలితో మాట్లాడి ఆమెకు భరోసా ఇచ్చారు. ఈ అమానవీయ చర్యను ఆమె తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు లభిస్తుందని హామీ ఇచ్చారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలి





**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హసన్ పర్తి మండలం పెంబర్తిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ లబ్ధిదారులకు సూచించారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం పెంబర్తి గ్రామంలో పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులు స్లాబ్ నిర్మాణాలు, రూఫ్ లెవెల్, బేస్మెంట్ లెవెల్ వరకు చేరుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు జిల్లా కలెక్టర్ పరిశీలించి లబ్ధిదారులను పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల నిర్మాణ పనులను ఏ విధంగా చేయిస్తున్నారని, మేస్త్రీలు ఇంటి నిర్మాణానికి ఎంత తీసుకుంటున్నారు, నిర్మాణ పనులను ఎప్పటి వరకు పూర్తి చేస్తారని, ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ఫోటో క్యాప్చర్ చేస్తున్నారా అని లబ్ధిదారులు స్వరూప, రజిత, నిర్మల, అరుణ, సమ్మక్క, మంజుల, సులోచన, రాజేశ్వరిలను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు దశలవారీగా బిల్లులు అందుతాయని, కాబట్టి లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గృహనిర్మాణ శాఖ పిడి రవీందర్, డీఈ సిద్దార్థ నాయక్, డిప్యూటీ తహసిల్దార్ రహీం పాషా, ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇద్దరు ఇన్స్ స్పెక్టర్ల బదిలీ

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషరేట్ పరిధిలో ఇద్దరు ఇన్స్ స్పెక్టర్లను బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన వారిలో ప్రస్తుతం పాలకుర్తి సిఐగా పనిచేస్తున్న జి. మహేందర్ రెడ్డిని మహబూబాబాద్ ఇన్స్ స్పెక్టర్ బదిలీ కాగా, జానకిరాం రెడ్డి పాలకుర్తి సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ గా బదిలీ అయ్యారు.

## ట్రాఫిక్ నియంత్రణపై పలుసూచనలు

**వరంగల్ అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ రాయల ప్రభాకర్ రావు**







**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ రాయల ప్రభాకర్ రావు, కాకతీయ యూనివర్సిటీ జంక్షన్, సిపిఓ జంక్షనలను సందర్శించటం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ హనుమకొండ ట్రాఫిక్ సీఐ సీత రెడ్డికి, ట్రాఫిక్ కు సంబందించిన పలు సూచనలు చేయడం జరిగింది. ముఖ్యంగా ఫ్రీ లెఫ్ట్ లో వెహికల్స్ సాఫీగా వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని, ఫుట్పాత్ ల ఆక్రమణలు లేకుండా చూడాలని, అవసరమైనచోట నో పార్కింగ్ బోర్డ్స్ పెట్టమని చెప్పారు. అలాగే మిషన్ భగీరథ పైప్స్ వాల్వ్ ల వద్ద వేసిన ఐరన్ జాలీలు రోడ్ కంటే ఎత్తుగా ఉన్నందున వాటిని రోడ్ ఎత్తుకు చేయవచ్చేమో చూడాలని చెప్పారు. అలాగే జంక్షన్స్ లో ట్రాఫిక్ సిబ్బంది అలెర్ట్ గా ఉండి ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.

## రైతుల ఖాతాలోకి రైతు భరోసా నిధులు జమ

**జిల్లాలో లక్ష 29 వేల 542 మంది రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ. 94 .16 కోట్ల రైతు భరోసా నిధులు జమ**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

చిన్న, సన్నకారు రైతులకు పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం రైతుభరోసా పథకం లో భాగంగా... పంట పెట్టుబడి సాయం అందిస్తున్నదని.. ఇందులో భాగంగా వానాకాలం 2025 కి సంబందించి పంట పెట్టుబడి సాయం క్రింద జిల్లాలో మంగళవారం సాయంత్రం వరకు లక్ష 29 వేల 542 మంది రైతు ఖాతాల్లో 94 కోట్ల 16 రూపాయలు రైతు భరోసా నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మంగళవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 1,65 109 మంది రైతులకు 166 కోట్ల 33 లక్షల రూపాయల నిధులు విడుదల చేయుటకు గాను రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్ నందు పొందు పరచడం జరిగిందని తెలిపారు. మంగళవారం సాయంత్రం నాటికి లక్ష 29 వేల 542 మంది రైతు ఖాతాల్లో 94 కోట్ల 16 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని, మిగతా రైతులకు పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం రైతు భరోసా నిధులను వారి వారి ఖాతాలలో జమ చేయనుందని తెలిపారు. పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఉపయుక్తంగా నిలుస్తుందని కలెక్టర్ అన్నారు. కాగా, ఇచ్చిన హామీ మేరకు వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వం రైతు భరోసా నిధులు అందించడం పట్ల రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.



# పోలీస్ కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగించే విధంగా వ్యవహరించవద్దు

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**





**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

పోలీస్ కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగించే రీతిలో వ్యవహరించవద్దని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. హన్మకొండ, సుబేదారి, ఏనుమాముల పోలీస్ స్టేషన్లతో పాటు సిసిస్, టాస్క్ ఫోర్స్, యాంటీ డ్రగ్స్ విభాగాల్లో నూతన ఇన్స్ స్పెక్టర్లు బాధ్యతలు చేపట్టిన శివకుమార్, రంజిత్, రాఘవేందర్, సత్యనారాయణ, సతీష్ లు వరంగల్ పోలీస్ కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అప్పగించిన పనులను సమర్ధవంతంగా పనిచేయడంతో పాటు పోలీసులకు వద్దకు వెళ్తే న్యాయం జరుగుతుందని నమ్మకాన్ని పెంచాలని సీపీ తెలిపారు.

# శ్రీ చైతన్య విద్యాసంస్థల మూసి వేయాలి

**ఏభివిఎస్ఎఫ్, ఎంఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హన్మకొండలో విచ్చలవిడిగా బ్రాంచి లు ఓపెన్ చేసుకొని విద్యార్థుల నుండి అధిక మొత్తంలో ఫీజుల దోపిడీ చేస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను మూసి వేయాలని ఎన్జఓస్ బ్రాంచ్ దగ్గర ఉన్న శ్రీ చైతన్య స్కూల్ ముందు ఏభివిఎస్ఎఫ్ ఎంఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేయడం జరిగింది. అనంతరం ఏభివిఎస్ఎఫ్ ఎంఎస్ఎఫ్ నాయకులు మంద నరేష్ బొచ్చు తిరుపతి మాట్లాడుతూ జిల్లాలో పరిమిషన్ లేకుండా ఇష్ట రాజ్యాంగ బ్రాంచి లు ఓపెన్ చేసుకొని అడ్మిషన్స్ తీసుకుంటూ విద్యార్థుల నుండి లక్షల్లో ఫీజుల దోపిడీ చేస్తున్న కానీ విద్యాశాఖ అధికారులు పట్టించుకోక పోవడం చాలా బాధాకరం అని అన్నారు స్కూల్లో పుస్తకాలు అమ్ముతున్నారని అయినా డిఈఓ ఎందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థల మీద ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. జిల్లాలో శ్రీ చైతన్య విద్యాసంస్థలను మూసి వేసే వరకు పోరాటం చేస్తామని మంద నరేష్, బోచ్చు తిరుపతిలు అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి, శ్రీనాధ్, గణేష్, మహేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను అప్పగించిన హన్మకొండ ఇన్స్పెక్టర్ శివ కుమార్

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**




వరంగల్ పోలీస్ కమిషనరేట్ హన్మకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిద చోట్ల సెల్ ఫోన్స్ పోగొట్టుకున్న 5 గురికి వారి సెల్ ఫోన్స్ ను సీఈఐఆర్ పొర్ట్రాల్ ద్వారా గుర్తించి సెల్ ఫోన్స్ అట్టి యజమానులకు అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా హన్మకొండ పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేసిన బాధితులు.




# ఫ్రెండ్స్ మిమ్మల్ని అందరిని వదిలేసి వెళ్ళిపోతున్నా

**రిపోర్టర్ సిటీ కేబుల్ శివ ఎక్కడ..?**
**శివ వాట్సాప్ స్టేటస్**
**ఆందోళనలో కుటుంబ సభ్యులు మిత్రులు**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణానికి చెందిన ఎలక్ట్రానిక్ మీడియా సివిఆర్ ప్రతినిధి శివ అలియాస్ సిటీ కేబుల్ శివ వీడియో వైరల్ అవుతుంది. ఫ్రెండ్స్ మిమ్మల్ని అందరిని వదిలేసి వెళ్ళిపోతున్నా.. అంటూ తల్లిదండ్రులకు మీడియా ప్రతినిధులకు తన పదవ తరగతి ఇంటర్ స్నేహితులకు ఒక సమాచారం వీడియో ద్వారా పోస్ట్ చేశారు. తన అభివృద్ధిలో ఆర్థికంగా అన్ని విధాల ఆదరించిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు అంటూ రిపోర్టర్ శివ వీడియోలో పేర్కొన్నారు. మీ అందరిని వదిలేసి వెళ్ళిపోతున్నా అంటూ వీడియో పోస్ట్ చేయడం అది వైరల్ గా మారడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. శివ లాస్ట్ లొకేషన్ వరంగల్ ప్రాంతంలో చూపించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శివ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం వరంగల్ లో శివ కోసం వెతుకుతున్న కుటుంబ సభ్యులు ఫోన్లో మాట్లాడుతూ తనకు ఏమి జరగకూడదని కోరుకుంటున్నారు. శివ కోసం కుటుంబ సభ్యులు బెంగ పెట్టుకోవడంతో పాటు అతని తల్లి ఆరోగ్యం క్షమించిందని కుటుంబ సభ్యులు తెలిపారు.



శివ ఆచూకీ ఇంకా లభించలేదని ఎవరికైనా తెలిస్తే ఈ వీడియో చూసి అతని గురించి వివరాలు 8074697689 నంబర్ కు వెంటనే తెలియజేయాలని కుటుంబ సభ్యులు ప్రాధేయపడుతున్నారు. శివ ఇలాంటి అగైహిత్యం చేసుకోకూడదని సామాజిక మాధ్యమాల ద్వారా కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# భద్రకాళీ వేద పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు

**దేవస్థాన కార్యనిర్వహణాధికారి, సహాయ కమీషనర్ కె. శేషుభారతి**

**వరంగల్ జై భీమ్ న్యూస్**



వరంగల్ మహానగరంలోని చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానమునందలి శ్రీ భద్రకాళీ సాంగవేద ఆగమ సంస్కృత విద్యాలయమునందు వైదిక స్మార్త ఆగమము, తైత్తరీయ కృష్ణయజుర్వేదాధ్యయనంలో ప్రవేశం కొరకు ఆసక్తి గల విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవని, మాతృభాషలో చదవగలిగి, రాయగలిగిన విద్యార్థులు 8 నుండి 12 యేళ్ళ మధ్య వయస్సు గలిగి ఉపనయన సంస్కారం, ఉపాకర్మోత్సర్జనములు పూర్తి ఐనవారు సంధ్యావందనం, అగ్నికార్యం, బ్రహ్మయజ్ఞంలు కంఠస్థం అయివుండి స్వయముగా అనుష్ఠానము జరుపుకోగలిగినవారు, 10 సంస్కృత శబ్దములు (7 విభక్తులు) కంఠస్థం అయివున్నవారు పాఠశాలలో అధ్యయనము చేయుటకు అర్హులని తెలిపారు. దరఖాస్తు ఫారాలను భద్రకాళీ దేవస్థానం, వరంగల్ వారి వేదపాఠశాలలో ఈ నెల 18 నుండి ఇవ్వబడును. విద్యార్థులు పూర్తిచేసిన దరఖాస్తు ఫారాలను ఈ నెల 25 వరకు వేదపాఠశాల కార్యాలయంలో అందజేయగలరని దేవస్థాన కార్యనిర్వహణాధికారి, సహాయ కమీషనర్ కె. శేషుభారతి ఒక ప్రకటనలో తెలిపారు.

# ఏసీబీ అధికారుల వలలో అవినీతి చేప చిక్కింది..



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

మార్కాపురం ఇరిగేషన్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు ఒక కాంట్రాక్టర్ నుండి 30 వేల రూపాయిలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఏసీబీ ఒంగోలు డీఎస్పీ ఎస్ శిరీష మీడియాకు వివరించారు. శ్రీనివాసరెడ్డి అనే కాంట్రాక్టర్ మూడు అభివృద్ధి పనులు చేశారు. పెండింగ్ బిల్లులు అప్రూవల్ చేసేందుకు సీనియర్ అసిస్టెంట్ 30 వేల రూపాయలు డిమాండ్ చేశాడు. లంచం ఇవ్వడానికి ఇష్టపడని కాంట్రాక్టర్ శ్రీనివాసరెడ్డి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దాంతో కాంట్రాక్టర్ నుండి 30 వేల రూపాయల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పథకం ప్రకారం సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావును ఏసీబీ డిఎస్పీ శిరీష వలపన్ని పట్టుకున్నారు. ఈ దాడుల్లో ఏసీబీ ఇన్స్పెక్టర్లు రమేష్ బాబు, శేషు,సబ్-ఇన్స్పెక్టర్లు ప్రసాద్, మస్తాన్ షరీఫ్, సిబ్బంది పాల్గొన్నారు..

# ట్రాఫిక్ కి అంతరాయం కల్గించవద్దు

**హన్మకొండ ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

హన్మకొండ బస్ స్టాండ్ దగ్గర ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా మంగళవారం ఆటో ఆటో డ్రైవర్లను పోలీస్ స్టేషన్ కి పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది బస్టాండ్ దగ్గర ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలని అందరూ తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని, వెహికల్ ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, తాగి వాహనం నడపారాదని అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానం చేరుస్తూ పోలీసులకు సహకరించాలని చెప్పడం జరిగింది.




# మా డబ్బులు మాకు చెల్లించండి రాస్తారోకో..



**మహబూబాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్**

కొత్తగూడ మండల కేంద్రంలో చల్లా నారాయణరెడ్డి అనే వ్యక్తి తమను రెండు సంవత్సరాలుగా డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండలానికి చెందిన రామన్నగూడ. లాడాయిగడ్డ గ్రామానికి చెందిన పలువురు వ్యక్తులు కొత్తగూడ మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై ధర్నా నిలిచి పోయిన వాహనాలు కొత్తగూడకు చెందిన బీరవెల్లి కరుణాకర్ కిరాణంషాప్ అనే వ్యక్తి కి గతంలో అప్పులుగా ఇచ్చిన రైతులు. బీరవెల్లి కరుణాకర్ ఐపి పెట్టడంతో అతనికి చెందిన పెగడపల్లి క్రాస్ మిల్లు అమ్మగా వచ్చిన 18 లక్షల రూపాయలను మధ్యవర్తి గా చల్ల నారాయణరెడ్డి వద్ద ఉంచుకొని రైతులకు ఇవ్వకుండా తన సొంత అవసరాలకు వాడుకున్నారని ఆరోపణ. లక్షకు 18 వేల రూపాయలు చెల్లిస్తామని మీ దగ్గర ఉన్న అప్పు పత్రాలను ఇచ్చిన వాళ్లకే డబ్బులు ఇస్తానని నారాయణరెడ్డి అంటున్నాడని బాధ్యతలు తెలిపారు. 18 మంది ఉన్నామని మాకు 19 లక్షలు రావాలిని ఆయన దగ్గర ఉన్న 18 లక్షలు మాకు ఇస్తే మేమే పంచుకుంటామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద మనుషులు తీర్మానం చేసిన లక్షకు 18వేలు చెల్లిస్తానని నారాయణ రెడ్డి తెలిపారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన అధికారులు

**కరీంనగర్ జిల్లా జై భీమ్ న్యూస్**



కరీంనగర్ జడ్పీ కార్యాలయంలో మంగళవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. రూ. 8వేలు లంచం తీసుకుంటూ ఏఈ శరత్, సీనియర్ అసిస్టెంట్ వేణుగోపాల్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. వాహన బిల్లుల చెల్లింపు విషయంలో రూ. 8వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ఏసీబీకి పట్టుబడ్డ సహాయక కార్యనిర్వాహక ఇంజనీరు స్వరూప

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

ఫిర్యాదుధారుడు పూర్తి చేసిన పనిని కొలతల పుస్తకంలో నమోదు చేయడానికి అధికారిక సహాయం చేసేందుకు అతని నుండి రూ. 1,20,000/- లంచం తీసుకుంటూ తెలంగాణ అనిశా అధికారులకు పట్టుబడిన హైదరాబాద్ మహా నగర పాలక సంస్థ, కాప్రా సర్కిల్-1 కార్యాలయంలోని సహాయక కార్యనిర్వాహక ఇంజనీరు - బి. స్వరూప. ఒకవేళ ఏ ప్రభుత్వ సేవకుడు అయినా లంచం అడిగినట్లయితే ప్రజలు దయచేసి తెలంగాణ అవినీతి నిరోధకశాఖ వారి టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు డయల్ చేయండి అంతే కాకుండా వివిధ సామాజిక మధ్యమాలయిన వాట్సాప్ (9440446106) ఫేస్ బుక్ (Telangana ACB), ఎక్స్ (TelanganaACB), వెబ్ సైట్ (acb.telangana.gov.in) ద్వారా కూడా తెలంగాణ అనిశా ను సంప్రదించవచ్చును. ఫిర్యాదుధారుల బాధితుల వివరములు గోప్యంగా ఉంచబడునని తెలంగాణ అవినీతి నిరోధకశాఖ అధికారులు తెలిపారు.



జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# గో సంరక్షణకు సమగ్ర విధానం రూపొందించాలి

సీఎం రేవంత్ రెడ్డి



హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

రాష్ట్రంలో గోవుల సంరక్షణకు సమగ్ర విధానం రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం వివిధ రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధానాల అధ్యయనానికి ముగ్గురు అధికారులతో ఒక కమిటీని నియమించారు. పశు సంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావుతో కూడిన కమిటీ ఈ విషయంలో లోతైన అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో గో సంరక్షణపై ముఖ్యమంత్రి తన నివాసంలో మంత్రి వాకిటి శ్రీహరితో పాటు ఉన్నతాధికారుల సమావేశంలో సమీక్షించారు. మన సంస్కృతిలో గోవులకు ఉన్న ప్రాధాన్యం, భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకోవడంతో పాటు గోవుల సంరక్షణే ప్రధానంగా విధానాల రూపకల్పన ఉండాలని ముఖ్యమంత్రి చెప్పారు. కోడె మొక్కులు చెల్లించే దేవాలయాలైన వేములవాడ, యాదగిరిగుట్టతో పాటు, హైదరాబాద్ నగర సమీపంలోని ఎనికేపల్లి, పశు సంవర్ధక శాఖ విశ్వవిద్యాలయం సమీపంలో తొలుత గోశాలలు నిర్మించాలని చెప్పారు. భక్తులు సమర్పించే కోడెల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ కనపర్చాలని, వేములవాడ సమీపంలో వంద ఎకరాలకు తక్కువ కాకుండా గోశాల ఉండాలని చెప్పారు. భక్తులు గోశాలలకు పెద్ద సంఖ్యలో గోవులు దానం చేస్తున్నారని.. స్థలాభావం, ఇతర సమస్యలతో అవి తరచూ మృత్యువాత పడుతున్నాయని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పరిస్థితులను అధిగమించి గోవుల సంరక్షణే ధ్యేయంగా తొలుత రాష్ట్రంలోని నాలుగు ప్రదేశాల్లో అత్యాధునిక వసతులతో గోశాలలు నిర్మించాలని సూచించారు. గో సంరక్షణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఖర్చయినా వెనుకాడదని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో గోశాలల నిర్వహణకు సంబంధించిన అప్రోచ్ పేపర్‌ను ఈ సందర్భంగా అధికారులు సీఎంకి అందజేశారు.

# ఐదేళ్లలోపు చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలి





జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

3 నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లలందరినీ తల్లిదండ్రులు దగ్గరలోని అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ హనంకొండ జిల్లా, జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి గారి అధ్యక్షతన 49వ డివిజన్ జులైవాడ అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన అమ్మ మాట -అంగన్వాడి బాట ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో అంగన్వాడి సెంటర్ కి పిల్లల్ని పంపించినట్లయితే వారిలో శారీరక పెరుగుదలతో పాటు మానసిక, సామాజిక, మేధో అభివృద్ధి కూడా జరుగుతుందన్నారు. అంగన్వాడీ టీచర్స్ అందరూ చిత్తశుద్ధితో న్యూ కరికులమ్ ప్రకారం ఫాలో అవుతూ పిల్లలని అంగన్వాడీ కేంద్రం పూర్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించుకోవాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జె.జయంతి మాట్లాడుతూ ఉదయం 9 గంటలకే అన్ని అంగన్వాడీ కేంద్రాలలో బెల్ మోగించి ప్రీస్కూల్ కార్యక్రమాలని న్యూ టైం టేబుల్, సిలబస్ ద్వారా నిర్వహిస్తూ ప్రీస్కూల్ నమోదు, హాజరు ను పెంచి, పిల్లలని సాయంత్రం నాలుగు గంటల వరకు అంగన్వాడీ సెంటర్లోనే ఉంచవలసిందిగా కోరారు. ఆరోగ్యలక్ష్మి ద్వారా అందించే ఒక పూట సంపూర్ణ భోజనాన్ని గర్భిణీలు, బాలింతలు అంగన్వాడీ కేంద్రాలలోనే తినేలాగా సూచించారు. స్థానిక 49వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా అంగన్వాడీ కేంద్రాలను వినియోగించుకోవాలని, ఒక గర్భిణీ గా ఉన్నప్పటి నుంచి అంగన్వాడి సెంటర్స్ లో నమోదు చేసుకొని, అంగన్వాడి సర్వీసెస్ అన్ని అందుకుంటూ పుట్టిన బిడ్డకి ఐదు సంవత్సరాల వయసు వచ్చేవరకు కూడా అంగన్వాడి సెంటర్ లో అంగన్వాడీ టీచర్ల చే సంరక్షించబడుతుందని తెలియజేశారు. అదేవిధంగా వారి కూతురైన ఆధ్యా పటేల్ మూడు సంవత్సరాలు పాపని కూడా అంగన్వాడి కేంద్రంలో జాయిన్ చేయడం జరిగింది. 30 మంది మూడు సంవత్సరాల నిండిన పిల్లలకి జిల్లా కలెక్టర్, 49వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్ సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ హనుమకొండ సిడిపిఓ ఎం విశ్వజ, సూపర్వైజర్స్ వి రాజలక్ష్మి , ఎం జ్యోతి, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ డి. ప్రీతి, డిహెచ్ఈడబ్ల్యూ కోఆర్డినేటర్ డి కళ్యాణి అండ్ స్టాప్, సఖి అడ్మిన్ హైమావతి అండ్ స్టాఫ్, అంగన్వాడీ టీచర్లు ఎం ప్రసన్న, రమాతార , అంగన్వాడి హెల్పర్లు, ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు, అంగన్వాడి లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల్లో ఫెయిలయ్యి ముగ్గురు విద్యార్థులు ఆత్మహత్య

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

మంచిర్యాల జిల్లా సీసీసీ నస్పూర్ లోని జయశంకర్ కాలనీకి చెందిన అక్షయ అనే విద్యార్థి ఇంటర్ సెకండ్ ఇయర్ గణితంలో ఫెయిలయ్యి సప్లిమెంటరీ పరీక్ష రాయగా, అందులోనూ ఫెయిల్ అవ్వడంతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న అక్షయ సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం దాస్ తండాకు చెందిన గుగులోత్ హారిక (17) ఇంటర్ మొదటి సంవత్సరంలో బాటనీ పరీక్ష ఫెయిల్ అయ్యి సప్లిమెంటరీ రాయగా అందులోనూ ఫెయిల్ అవ్వడంతో, ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న హారిక. సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం మహబత్ పూర్ గ్రామానికి చెందిన వెంకటరమణ (18) ఇంటర్ సెకండ్ ఇయర్ లో ఫెయిల్ అవ్వడంతో, సప్లిమెంటరీ పరీక్షలు రాసి అందులో ఒక్క సబ్జెక్టు ఫెయిల్ అవ్వడంతో మనస్తాపంతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న వెంకటరమణ.



# బీసీలకు 42శాతం రిజర్వేషన్లు సాధించుకుంటాం

ఎమ్మెల్సీ కవిత



మెదక్ జిల్లా జై భీమ్ న్యూస్

బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు సాధించుకుంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. బీసీలంతా చైతన్యం కావాలని కోరారు. కామారెడ్డిలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎన్నికల సమయంలో ప్రకటించిన డిక్లరేషన్ సాధించే వరకు పోరాడుతామని అన్నారు. ఇవాళ(మంగళవారం) మెదక్ జిల్లాలో కామారెడ్డి డిక్లరేషన్ రాజ్యాంగ బద్దంగా 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కల్వకుంట్ల కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఇది రాజకీయ వేదిక కాదు.. మానవ హక్కుల వేదిక అని చెప్పారు. విద్యకు, ఉద్యోగాలకు, రాజకీయాలకు వేర్వేరుగా రేవంత్ ప్రభుత్వం రిజర్వేషన్ బిల్లులు పెట్టాలని ఎమ్మెల్సీ కవిత కోరారు. ఢిల్లీకి బీసీ రిజర్వేషన్ బిల్లు పంపామని తమకు ఏం సంబంధం లేదనేలా కాంగ్రెస్ నేతలు అనడం సరికాదని చెప్పారు. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఒక్కరోజైనా బీసీ బిల్లు గురించి ప్రధానమంత్రి నరేంద్రమోదీతో మాట్లాడారా అని ప్రశ్నించారు. బీసీ బిల్లు వస్తే ఉద్యోగాలు, రాజకీయ అవకాశాలు, నిధులు వస్తాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణనలో చిత్తశుద్ధి లేదని తెలిపారు ఎమ్మెల్సీ కవిత. బీసీ బిల్లు సాధనకు కేంద్రప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని ఎమ్మెల్సీ కవిత కోరారు. బీసీ బిల్లు ఆమోదం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకు రావడానికి జులై 17వ తేదీన రైల్‌రోకో చేపడతామని ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ల అంశం తేలకుండా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు పెడతామనడం సరికాదని అన్నారు. బీసీలకు రిజర్వేషన్‌లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే ఆపుతామని చెప్పారు. అందరూ ఏకతాటిపైకి వచ్చి పోరాడితే బీసీ బిడ్డల కాళ్ల వద్దకు పదవులు వస్తాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు.

# పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకం కలిసిన జిల్లా కలెక్టర్



హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

హనుమకొండ జిల్లా కలెక్టర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన స్నేహ శబరీష్ మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. హనుమకొండలోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని పోలీస్ కమిషనర్ ఛాంబర్ లో కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

# మంత్రి పొన్నం ని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

కరీంనగర్ జిల్లా జై భీమ్ న్యూస్

జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ అశ్విని తానాజీ వాకడే హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ ని మర్యాద పూర్వకంగా కలిశారు.



# రాష్ట్ర అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్న బిఆర్ఎస్

**పదేళ్ల అధికారంలో ఉండగా అప్పులు చేసి పోయారు**
**చిత కరెంట్ అప్పులు కూడా నెత్తిన వేశారు**
**డిమాండ్‌కు తగ్గకుండా విద్యుత్ సరఫరా చేశాం**
**భూపాలపల్లి జిల్లాలో పలు అభివృద్ధి పథకాలకు భట్టి శ్రీకారం**
**సౌర ఇద్యుత్ ప్రాజెక్టుల్లో మహిళలకు భాగస్వామ్యం: శ్రీధర్ బాబు**

**జయశంకర్ భూపాలపల్లి,జూన్ 17(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుంటే బిఆర్ఎస్ పార్టీ ఓర్వలేకపోతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి ఆరోపించారు. 10 ఏళ్లు అధికారంలో ఉన్న టీఆర్ఎస్ నేతలు బయటకి వచ్చినప్పుడు తమపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం సంపాదించిన ప్రతి రూపాయిని ప్రజలకు ఖర్చు పెట్టాలనే ఆలోచన చేస్తుంది.. గతంలో సంపాదించిన ప్రతి రూపాయిని దోచాలని ఆలోచనతో ఉండేవాళ్లు అని ఆయన ఎద్దేవా చేశారు. అందుకే ఈ రాష్ట్రం అభివృద్ధి జరగలేదు, ఇక్కడ ప్రజల స్థితిగతుల్లో మార్పు జరగలేదు అన్నారు.ఇది గమనించిన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్నికి అధికారంలోకి తీసుకొచ్చారని వెల్లడించారు. భూపాలపల్లి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శ్రీధర్ బాబుతో కలసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వం హయాంలో రైతులు వాడిన విద్యుత్ కు పెద్ద ఎత్తున బకాయిలు పెట్టిన వాటిని కూడా ఈ ప్రభుత్వం చెల్లించి.. ఉచిత కరెంటు ఇస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రైతు భరోసా డబ్బులు పడుతున్నాయి.. 9 రోజుల్లోనే రాష్ట్రంలో ఉన్న అర్హులైన రైతులందరికీ రైతు భరోసా డబ్బులు పడతాయని తేల్చి చెప్పారు. ఏడాదికి 70 వేల కోట్ల రూపాయలను రైతుల కోసం ఖర్చుపెట్టింది ఒక్క తెలంగాణ ప్రభుత్వమే.. ఐదేళ్లలో మూడు లక్షల 50 వేల కోట్లు రైతుల కోసం ఖర్చు చెప్పబోతున్నాం.. ఇంత పెద్ద మొత్తంలో రైతుల కోసం ఖర్చుపెట్టిన ప్రభుత్వం దేశంలో ఏక్కడ లేదు.. రూ. 500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నాం.. రాష్ట్రంలో పారిశ్రామికంగా, సంక్షేమ పరంగా, వ్యవసాయ లాంటి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. రూ. 38 వేల కోట్ల నిర్మించాల్సిన కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్లకు పెంచి.. అందిన కాడికి దోచుకున్నారు.. ఆ ప్రాజెక్టు ఇప్పుడు పనికి రాకుండా పోయింది అని భట్టి పేర్కొన్నారు. సమస్యలు ఉన్నవారు రాజధాని వరకు రాలేరని, ప్రజల సమస్యలను స్థానికంగా పరిష్కరించే వాళ్లు ఉండటం గొప్ప విషయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు ఉండదని గత పాలకులు దుష్ప్రచారం చేశారు. ఈ ఏడాది మార్చిలో గరిష్ఠంగా 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఎంత డిమాండ్ ఉన్నప్పటికీ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేశాం అన్నారు. నిరంతరాయ విద్యుత్ సరఫరాకు కృషి చేసిన అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు. 29 లక్షల పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.సాగుకు ఉచిత విద్యుత్ కోసం రూ.11,500 కోట్లు కేటాయించాం. పేదల ఇళ్లకు గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. గృహజ్యోతి, ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ కోసం ఏటా రూ.13వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నాం. 1 కోటి 49లక్షల 35వేల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా వేస్తున్నాం'అని భట్టి తెలిపారు. భూపాలపల్లిలో పలు అభివృద్ధి కార్యాక్రమాల్లో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. జిల్లాలోని గోరికొత్త పల్లి మండలం చెన్నాపూర్ లో కోటి 40 లక్షలతో సబ్ స్టేషన్ ప్రారంభం చేసుకున్నామన్నారు. విద్యుత్ కు అంతరాయం కలగకుండా రూ.8 కోట్ల వ్యయంతో 33/11 కేవీతో మంజూరు నగర్, ధర్మారావు పేట, నవాబుపేటలలో విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని వెల్లడించారు. అలాగే, దీర్ఘకాలికంగా సమస్య లేకుండా ప్రణాళికలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంట్ ఉండదన్నారు, అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అంతరాయం కలగకుండా 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.. 6 హామీలలో భాగంగా రాష్ట్రంలో 50 లక్షల మందికి 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నామని తేల్చి చెప్పారు. జిల్లాలో 47 వేల కుటుంబాలకు 200 యూనిట్ల విద్యుత్ ఇస్తున్నాం.. 46 వేల వ్యవసాయ కుటుంబాలకు విద్యుత్ కనెక్షన్లకు ఉచిత కరెంటు ఇస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇక, సౌర శక్తి ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు మహిళా సంఘాలకు ఇవ్వడానికి సీఎం, డిప్యూటీ సీఎంతో కలిసి ప్రణాళికలు రచిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. పాఠశాలకు ఉచిత కరెంట్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాం.. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బంది ఉన్నప్పటికీ, 7 లక్షల కోట్ల అప్పు ఉన్న రాష్టాన్ని సంక్షేమ పథంలో తీసుకెళ్తున్నామన్నారు. బీఆర్ఎస్ వాళ్ళు ఉచిత బస్ ప్రయాణం ఎందుకు ఇస్తున్నారు అని విమర్శిస్తున్నారు.. ఎందుకు ఇస్తున్నామో మహిళలను అడగండి అని సూచించారు. ఇక, గోదావరి నదీ జలాల కొరకు మేడిగడ్డ, సుందిల్ల, అన్నారం ప్రాజెక్టులను నిర్మించామని గొప్పలు చెప్పే వాళ్ళు ఈ ప్రాంతానికి ఒక చుక్క నీరు ఇవ్వకుండా తరలించుకెళ్లారని మండిపడ్డారు. గోదావరి నది జలాలకు సంబంధించి ఎగువన ఉన్న మహారాష్ట్ర, దిగువన ఉన్న ఆంధ్ర వాళ్ళు తెలంగాణ రాష్టానికి నీరు ఇచ్చిన తర్వాతే మీరు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ట్రిబ్యునల్ ముందు మా రాష్ట్రానికి నీరు ఇచ్చిన తర్వాతే పక్కా రాష్ట్రాలకు నీటిని తరలించాలని అప్పుడే చెప్పామని శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. అలాగే, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత సన్న బియ్యం ఇస్తామని చెప్పాం.. ఇస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం.. కొంచం సమయం పట్టొచ్చు కానీ చేసి చూపిస్తాం.. ఇక, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడతాం.. అభివృద్ధి చేసి చూపిస్తామని వెల్లడించారు. కొత్త జిల్లాలో కొత్త మండలాలకు విద్యుత్ ఏఈ కార్యాలయాలు మంజూరు చేశారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి నా కృతజ్ఞతలు.. దీంతో పాటు ఇల్లు లేని నిరుపేదలకే ఇవ్వాలని కలెక్టర్ లకు చెప్పాం.. ఇందిరమ్మ ఇండ్లు ఎక్కువగా అవసరం ఉన్న కూడా కలెక్టర్ చూసి కేటాయిస్తుంది.. వచ్చే విడతలో తప్పకుండా ఇల్లు లేని పేదల అందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామని దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చెప్పారు.



# ఆపరేషన్ కగార్ వెంటనే ఆపాలి

**ఆపరేషన్‌లో ఆదివాసీలే హతమవుతున్నారు**
**ఇది ప్రాజస్వామ్య సూత్రాలకు విరుద్ధం**
**మావోలతో వెంటనే శాంతి చర్చలు జరపాలి**
**ఇందిరాపార్క్ వద్ద మహాధర్నాలో మేధావుల పిలుపు**

**హైదరాబాద్,జూన్ 17(జై భీమ్ న్యూస్):**

ఆపరేషన్ కగార్‌కు నిరసనగా ఇందిరాపార్కు వద్ద అఖిల పక్షాలు మహాధర్నా చేపట్టాయి. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను ఎత్తివేయాలని పలువురు ఈ మహాధర్నాలో డిమాండ్ చేశారు. వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు ప్రారంభించాలని కోరారు. ఈ ధర్నాలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, తమ్మినేని వీరభద్రం, నారాయణమూర్తి, ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరామ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు. ఆపరేషన్ కగార్‌లో ఎక్కువ మంది ఆదివాసీలే చనిపోతున్నారని తెలిపారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి శాంతియుత చర్చలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ తమ పార్టీ దృష్టిలో ఆపరేషన్ కార్పొరేట్ కబ్జా అని.. మానవత్వానికి ఇది ఒక మచ్చ అని భారాస నేత దాసోజు శ్రావణ్ విమర్శించారు. అణచివేయాల్సింది మావోయిస్టులను కాదు.. దోపిడీనని ఈ ధర్నాలో పాల్గొన్న సినీ నటుడు, దర్శకుడు ఆర్ నారాయణ మూర్తి అన్నారు. మావోయిస్టులను చంపడం కాదు.. జల్, జంగిల్, జమీన్ నినాదానికి పరిష్కారం చూపించాలని మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వరరావు కోరారు. ఆదివాసీ, పౌర సంఘాలతో భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపాలన్నారు. శాంతి చర్చలు జరపకపోవడం వల్లే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం నెలకొందని చెప్పారు. 'మావోయిస్టులతో చర్చలు జరపాలని మేం అంటే.. మమ్మల్ని మావోయిస్టులు అంటున్నారు. మేం మావోయిస్టులు అయితే మైకులు ఎందుకు పట్టుకుంటాం.. తుపాకులు పట్టుకునే వాళ్లం'అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ సమస్యనైనా చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని రాజ్యాంగం చెబుతోందని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అన్నారు. నక్సలైట్లు చర్చలకు సిద్ధంగా ఉంటే.. ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు. రాజశేఖర్‌రెడ్డి హయాంలో మావోయిస్టులతో చర్చలు జరిపారని, మోదీ ప్రభుత్వం మాత్రం మావోయిస్టులు చర్చలకు సిద్ధంగా ఉన్నా చంపేస్తోందని విమర్శించారు. మావోయిస్టులను చంపడం తాత్కాలిక ఉపశమనమేనని శాశ్వత పరిష్కారం కాదన్నారు. శాంతిచర్చలు జరిపితే పరిష్కారం దొరుకుతుందని మోదీ, అమిత్‌షా గ్రహించాలని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగానికి లోబడి ఉందన్నారు. అడవుల్లోని ఖనిజ సంపదను అంబానీ, అదానీలకు దోచిపెట్టేందుకే అమిత్ షా .. నక్సలైట్ రహిత దేశంగా చేస్తామంటున్నారని నటుడు ఆర్ నారాయణ మూర్తి ఫైర్ అయ్యారు పాకిస్తాన్ తో చర్చలు జరిపిన కేంద్రం.. భరత మాత ముద్దు బిడ్డలైన మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపడం లేదని ప్రశ్నించారు. అన్యాయాన్ని అడిగిన వాడు నక్సలైట్.. అడగని వాడు ఆల్ రైట్ అనే ఉద్దేశంతో కేంద్రం వ్యవహరిస్తుందని విమర్శించారు.హైదరాబాద్ ధర్నా చౌక్ లో శాంతి చర్చల కమిటీ మహా ధర్నా జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన... అణిచివేయాల్సింది మావోయిస్టులను కాదు దోపిడీని అని అన్నారు. మావోయిస్టులను అంతం చేయడమే లక్ష్యమని అన్నారు ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ . ఇది యుద్ధ సమయం కాదు.. చర్చలతోనే పరిష్కరించుకోవాలని మాస్కో సైప్రస్ లో అన్న మోదీ మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపరని ప్రశ్నించారు. మావోలతో చర్చలు జరపకున్నా సరే... ఆదివాసీ సంఘాలతో చర్చలు జరపాలని సూచించారు. భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపండి. దేశంలోని సహజ వనరులను ప్రజల అభివృద్ధి కోసమే వాడాలని రాజ్యాంగంలో తెలిపిందన్నారు. చర్చలు జరిపితే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం ఆగుతుందన్నారు. చర్చలు జరగకుంటే మావోయిస్టులకు ఇబ్బంది లేదు... ప్రభుత్వానికి ఇబ్బంది లేదు. కానీ ఆదివాసీ బిడ్డలకు కష్టం వస్తుంది.. వారి హక్కుల భంగం కలుగుతుందని హెచ్చరించారు. మావోయిస్టులైన భారత పౌరులను చంపుతున్న మోదీ,అమిత్ షా... వీళ్లేం హిందువలని ప్రశ్నించారు. ఇదేనా రామ రాజ్యం అంటే? ఆపరేషన్ కగార్ ను తక్షణమే ఆపేసి శాంతి చర్చలు జరపాలని అన్నారు. కార్పొరేట్ సంస్థల కోసమే ఆదివాసీలపై కేంద్రం యుద్ధం చేస్తుందన్నారు ప్రొఫెసర్ హరగోపాల్. శాంతి చర్చలే అభివృద్ధికి మార్గం అవుతుందన్నారు. హై సందర్భంగా మాట్లాడిన ఆయన చర్చలతో మావోయిస్టుల సమస్యకు పరిష్కారమని అన్నారు. అడవిలోకి కేంద్రం ఎందుకు వెళ్తోంది. ఆపరేషన్ కగార్ ప్రైవేట్ సంస్థల కోసమే ఆపడం లేదని విమర్శించారు. చర్చలతోనే మావోయిస్టు సమస్య పరిష్కారమని హరగోపాల్ అన్నారు..

# అమరావతి నిర్మాణంలో కీలక అడుగు

**అమరావతి,జూన్ 17(జై భీమ్ న్యూస్):**

ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంలో కీలక అడుగు పడింది. 2018 నుంచి పెండింగులో ఉన్న రెండు ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలిపింది. రూ.2,787 కోట్లతో నిర్మించే ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అందులో రూ.1,329 కోట్లతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు క్వార్టర్స్ నిర్మాణం, రూ. 1,458 కోట్లతో కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులను సీపీడబ్ల్యూడీ నిర్మిస్తుందని కేంద్ర ఆర్థికశాఖ కార్యాలయం మెమోరాండం విడుదల చేసింది. ఈ మేరకు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఎక్స్ వేదికగా వివరాలను వెల్లడించారు.

# మూడెకరాల రైతులకు తొలుత రైతుభరోసా

**1,551.89 కోట్ల రూపాయలను విడుదల చేశాం: తుమ్మల**

**ఖమ్మం,జూన్ 17(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్రంలో మూడు ఎకరాల వరకు భూమి ఉన్న అన్నదాతలకు రైతు భరోసా నిధులను ప్రభుత్వం జమ చేసింది. మంగళవారం 1,551.89 కోట్ల రూపాయలను విడుదల అయ్యాయి. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ రోజు 3 ఎకరాల వరకు భూమిని కలిగి ఉన్న రైతులందరి ఖాతాలలోకి ఎకరానికి 6 వేల చొప్పున రైతు భరోసా నిధుల జమ చేయడం జరిగిందని వెల్లడించారు. అయితే, అందుకోసం 1551.89 కోట్ల రూపాయలను విడుదల చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 10.45 లక్షల మంది రైతులకు సంబంధించిన 25.86 లక్షల ఎకరాలకు రైతు భరోసా నిధులు జమ చేశాం అన్నారు. ఎకరాలతో సంబంధం లేకుండా మిగిలిన వారందరికి రైతు భరోసా నిధులు జమ చేస్తామని ప్రకటించారు.

# బిఆర్ఎస్ ఫోన్ ట్యాపింగ్‌తోనే కాంగ్రెస్ ఓటమి

**వందలాది కాంగ్రెస్ నేతల ఫోన్లు ట్యాప్**
**బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి**
**ఈ వ్యవహారంలో కెటిఆర్ సిగ్గుతో తలదించుకోవాలి**
**జూబ్లీహిల్స్ పోలీసుల ఎదుట వాంగ్మూలం ఇచ్చిన మహేశ్ కుమార్**

**హైదరాబాద్,జూన్ 17(జై భీమ్ న్యూస్):**

ఫోన్ ట్యాపింగ్ కేసులో కెసిఆర్ సిగ్గుతో తలదించుకోవాలని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఆనాడు అధికారంలో ఉన్న కెసిఆర్, కెటిఆర్‌లు వేలాదిమంది కాంగ్రెస్ నేతల ఫోన్లు టాప్ చేశారని అన్నారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ పోలీసుల ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం టీపీసీచీఫ్ మీడియాతో మాట్లాడుతూ.. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఓటమికి ఫోన్ ట్యాపింగే కారణమన్నారు. ఎలాంటి అధికార హోదా లేని వ్యక్తికి అధికారాన్ని కట్టబట్టి తమ ఫోన్‌లను టాప్ చేయించారని ఆరోపించారు. నక్సలైట్ల సానుభూతిపరుల పేరుతో తమ ఫోన్లు టాప్ జరిగాయన్నారు. ఈనాడు కేటీఆర్ తాము నీతివంతులం, నిజాయితీపరుమలని అంటున్నారని.. ఆయన సిగ్గుతో తలవంచుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గపు చర్య అని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వందలాది మంది నాయకుల ఫోన్లను చట్టానికి వ్యతిరేకంగా ట్యాప్ చేశారని మండిపడ్డారు. రాజకీయ నేతల ఫోన్లు ట్యాపింగ్ చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. ఆనాటి సీఎం, కేటీఆర్‌లు సిగ్గుతో తలవంచుకోవాలని వ్యాఖ్యలు చేశారు. ఏ రాజకీయ నేత, పార్టీ ఉండకూడదని.. తామే శాశ్వతంగా అధికారంలో ఉండాలనే దుర్బుద్ధితో ఫోన్ ట్యాపింగ్‌కు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ మూమెంట్స్ అన్ని కూడా ట్రాక్ చేశారని మండిపడ్డారు. 2022 నుంచి కాంగ్రెస్ నాయకుల ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నారు. 650 మంది కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందని తెలిపారు. మ ఫోన్లను ట్యాప్ చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూశారని ఆరోపించారు. నిజాయితీ గల సిట్ అధికారులు ఈ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్నారన్నారు. భవిష్యత్‌లో మరే ప్రభుత్వం కూడా ఇలాంటి దుశ్చర్యకు పాల్పడకుండా ఉండాలంటే ఈ కేసులో నిందితులకు శిక్ష పడాల్సిందే అని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఎవ్వరినీ ఉపేక్షించవద్దన్నారు. విచారణను సజావుగా జరిపి ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన వారికి శిక్ష పడేలా చూడాలని ప్రభుత్వానికి వినతి చేశారు. దేశ చరిత్రలో ఇంత మంది ఫోన్లు ట్యాప్ చేయడం ఇదే ప్రథమమన్నారు. హైకోర్టు, సుప్రీం కోర్టు ఈ కేసును తీవ్రంగా పరిగణించి నిందితులను శిక్షించాలని కోరారు. ఆనాటి నేతలు వారి అవసరాల కోసం రాజకీయ నాయకులు, జడ్జిలు, విలేకర్లలతో పాటు వారి హయాంలో పని చేసిన అధికారుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వారి అవసరాలకు అనుగుణంగా ఫోన్ ట్యాపింగ్‌ను వాడుకుందని ఆరోపించారు. 2023 ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసి హార్డ్ డిస్క్‌లను ప్రభాకర్ రావు ధ్వంసం చేయించారన్నారు. ప్రభాకర్ రావు, అప్పటి చీఫ్ సెక్రటరీ కలిసి హార్డ్ డిస్క్‌లు ధ్వంసం చేశారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

# సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన మంత్రి వివేక్

**హైదరాబాద్,జూన్ 17(జై భీమ్ న్యూస్):**

జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి వివేక్ వెంకటస్వామి కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం రేవంత్ రెడ్డి దంపతులకు వివేక్ వెంకటస్వామి దంపతులు శాలువా కప్పి సత్కరించారు. సీఎంకు పుష్పగుచ్ఛం అందజేసి కేబినెట్‌లో అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎంతో మంత్రి వివేక్ వెంకటస్వామి ముచ్చటించారు. సీఎం కూడా కాకా వెంకటస్వామితో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణతో పలు విషయాలను సీఎం రేవంత్ రెడ్డి పంచుకున్నారు. రాష్ట్ర ఎకానమీకి అత్యంత కీలకమైన మైనింగ్ శాఖ బాధ్యతలను మంత్రి వివేక్ వెంకటస్వామికి సీఎం రేవంత్ రెడ్డి కేటాయించిన సంగతి తెలిసిందే. గనుల ద్వారా రాష్ట్ర ఆదాయాన్ని పెంచడంతో పాటు కార్మికుల సంక్షేమం, ఉపాధి, శిక్షణ కార్యక్రమాల నిర్వహణ లాంటి కీలక బాధ్యతలు ఆయనకు అప్పగించారు. వివేక్‌కు ఉన్న అనుభవం, రాజకీయ నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ శాఖలను కేటాయించారు.

# కులగణనపై గళమెత్తిన రాహుల్

**హైదరాబాద్,జూన్ 17(జై భీమ్ న్యూస్):**

కుల గణనపై ఎవరు మాట్లాడనప్పుడే రాహుల్ గాంధీ మాట్లాడారని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి. హనుమంతరావు పేర్కొన్నారు. ఎవరు ఎంతో, వారికి అంత అని చెప్పారు.. ఇప్పటి వరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని మూడుసార్లు కలిసి బీసీలకి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఇవ్వమని కోరినా ఇవ్వలేదు.. జన గణనతో మాకు వచ్చే లాభం లేదు అని తేల్చి చెప్పారు. కుల గణన చేస్తే మాకు మంచిది.. రాహుల్ గాంధీ అగ్రకులంలో పుట్టినా బీసీలకు న్యాయం చేయాలని మాట్లాడారు.. మోడీ బీసీ అయినా, కుల గణన చేయడానికి ఆలోచిస్తున్నాడు అని ఎద్దేవా చేశారు. జన గణనతోనే కుల గణన చేయాలి అని వి. హనుమంతరావు డిమాండ్ చేశారు. ఇక, బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖతో పాటు కుల గణన చేయాలని వీహెచ్ కోరారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఎంపీలు నోరు విప్పాలి.. లేదంటే, ఎంపీల ఇంటి ముందు ధర్నా చేస్తాను అని హెచ్చరించారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే బీసీలకు న్యాయం చేసింది.. అలాగే, కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణన చేపట్టి బీసీలకు రావాల్సిన న్యాయమైన వాటాను అందజేయాలని అన్నారు.

జై భీమ్
POWER OF PEOPLE
Jai Bheem




# కర్నాటకలో థగ్ లైఫ్ విడుదలకు లైన్ క్లియర్

**అడ్డుకోవడం సరికాదంటూ సుప్రీం ఆదేశం**

న్యూఢిల్లీ,జూన్17(జై భీమ్ న్యూస్): 'థగ్ లైఫ్' చిత్ర బృందానికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. కమల్‌హాసన్ నటించిన ఈ సినిమా కర్ణాటకలోనూ విడుదల చేయాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. కన్నడ భాషపై కమల్ చేసిన వ్యాఖ్యల వివాదం నేపథ్యంలో ఈ సినిమాను కర్ణాటకలో నిషేధించిన సంగతి తెలిసిందే. దీనిపై చిత్రబృందం సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. ఈ మేరకు సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. కమల్‌హాసన్ చేసిన వ్యాఖ్యల వల్ల ఆ సినిమాను నిలిపివేయాలంటూ బెదిరించిన సంఘాలను సుప్రీం హెచ్చరించింది. అలాంటి బెదిరింపులు చట్టబద్ధం కాదన్న అత్యున్నత న్యాయస్థానం.. థియేటర్‌లలో ఏది ప్రదర్శించాలో నిర్ణయించే అధికారం ఆ సంఘాలకు లేదని స్పష్టంచేసింది. ఎవరైనా ఒక ప్రకటన చేసినప్పుడు దాన్ని మరో కామెంట్‌తో ప్రతిఘటించే స్వేచ్ఛ ఉంది కానీ.. థియేటర్‌లు తగలబెడతామని బెదిరించే అధికారం ఎవరికీ ఉండదని సుప్రీంకోర్టు వ్యాఖ్యనించింది. కర్ణాటక ప్రజలు కమల్‌హాసన్‌తో విభేదించే స్వేచ్ఛను కలిగిఉన్నారని.. అదే సమయంలో ప్రాథమిక హక్కులను కూడా కాపాడాలని కోర్టు పేర్కొంది. ఒక సినిమాకు సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఇచ్చిన తర్వాత దాన్ని విడుదల చేయాల్సిందేనని సుప్రీం ఆదేశించింది. దాన్ని చూడాలా, వద్దా అనే అధికారం పూర్తిగా ప్రజలకు ఉంటుందని.. బెదిరింపుల ఆధారంగా సినిమాను ఆపకూడదని స్పష్టంచేసింది. చిత్ర నిర్మాతలు దాఖలు చేసిన పిటిషన్‌ను కర్ణాటక హైకోర్టు నుంచి తనకు బదిలీ చేసుకున్న సుప్రీంకోర్టు.. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందనను తెలియ జేయాలని ఆదేశించింది. ఈ విషయంలో నటుడు క్షమాపణలు చెప్పాల్సిందేనంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పును కూడా అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించింది.



# విజయ్ సేతుపతి, పూరి సినిమా

**టీమ్‌లో చేరిన సంయుక్త**

విజయ్ సేతుపతి హీరోగా దర్శకుడు పూరి జగన్నాథ్ ఓ సినిమా రూపొందిస్తున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో నటి సంయుక్త జాయిన్ అయినట్లు తెలుపుతూ టీమ్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది. ఆమె నడకలో హుందాతనం.. కళ్లల్లో ఆగ్రహం.. అంటూ సంయుక్తకు స్వాగతం పలుకుతూ ఆమెతో దిగిన ఫొటోను పంచుకున్నారు. ఇందులో ఆమె పాత్ర కీలకంగా ఉండనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే ఈ సినిమాలో సీనియర్ నటి టబు భాగమైన విషయం తెలిసిందే. ఇక ఈ చిత్రానికి 'బెగ్గర్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు మొన్నటివరకూ వార్తలు వచ్చాయి. తాజాగా 'భిక్షాందేహి' అనే టైటిల్‌ను ఖరారు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. దర్శకుడిగా విజయాన్ని అందుకునేందుకు గత కొంతకాలంగా ఎదురుచూస్తున్నారు పూరి జగన్నాథ్. ఆయన గత చిత్రాలు 'లైగర్', 'డబుల్ ఇస్మార్ట్' బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయాయి. దీంతో హిట్ అందుకోవడమే లక్ష్యంగా విజయ్ సేతుపతితో కొత్త ప్రాజెక్ట్ ప్రకటించారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇక సంయుక్త వరుస ప్రాజెక్ట్‌లతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు. బాలకృష్ణ హీరోగా బోయపాటి శీను దర్శకత్వంలో రానున్న 'అఖండ 2'లోనూ ఆమె భాగమయ్యారు. ఇటీవలే చిత్రబృందం ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించింది. ఇందులోనూ ఆమెది నటనకు ప్రాధాన్యమున్న పాత్రని తెలుస్తోంది.




# ఢీ సీక్వెల్‌కు నేను రేఢీ అంటున్న మంచు విష్ణు

తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు మంచు విష్ణు. జూన్ 27న ఈ సినిమా విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో విష్ణు తన హిట్ సినిమా 'ఢీ' సీక్వెల్ గురించి మాట్లాడారు. 'ఢీ' సినిమా సీక్వెల్ గురించి మాట్లాడుతూ.. 'ఆ సినిమా దర్శకుడు, నేను కలిసి సీక్వెల్ కోసం ప్రయత్నిస్తున్నాం. నేను ఆ చిత్రాన్ని ఎంతో ప్రేమతో చేశాను. ఏదో ఒకరోజు దర్శకుడు దాని సీక్వెల్ స్క్రిప్ట్‌తో నన్ను కలవాలని కోరుకుంటున్నాను. అదంతా రచయిత చేతుల్లోనే ఉంటుంది. స్క్రిప్ట్ సిద్ధమైన మరుసటి రోజే దాని షూటింగ్‌ను ప్రారంభిస్తాను' అని మంచు విష్ణు తెలిపారు. శ్రీను వైట్ల దర్శకత్వంలో విష్ణు, జెనీలియా జంటగా నటించిన యాక్షన్ కామెడీ ఫిల్మ్ 'ఢీ'. శ్రీహరి, జయప్రకాశ్‌రెడ్డి, బ్రహ్మానందం కీలక పాత్రలు పోషించారు. 2007లో వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా, మంచు విష్ణు కెరీర్‌లో బెస్ట్ ఫిల్మ్స్‌లో ఒకటిగా నిలిచింది. అలాగే తన మనసులో ఉన్న మరో కథను కూడా బయటపెట్టారు. ప్రస్తుతం తాను 'కన్నప్ప' ప్రచారంలో బిజీగా ఉన్నట్లు చెప్పిన విష్ణు.. వేరే సినిమాలు ప్లాన్ చేయడం లేదని వెల్లడించారు. అయితే, 1947 నేపథ్యంలో సాగే పీరియాడిక్ సినిమా చేయాలని తనకు ఎప్పటినుంచో ఆలోచన ఉందన్నారు. ఆ ఆలోచనను నిజం చేయడం కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. గతేడాది విడుదలై హిట్‌ను సొంతం చేసుకున్న ఫహద్ ఫాజిల్ 'ఆవేశం' సినిమా తెలుగు రీమేక్ చేయాలని అనుకున్నట్లు మంచు విష్ణు చెప్పారు. అయితే, అప్పటికే ఆ సినిమా రైట్స్ మరొకరు సొంతం చేసుకున్నారని అన్నారు.

# రెట్రో సీరిస్ వర్షన్ విడుదలకు యోచన




తమిళ సూపర్ స్టార్ సూర్య నటించిన సూపర్ హిట్ చిత్రం రెట్రో. కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ రొమాంటిక్ యాక్షన్ డ్రామాలో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించగా, శ్రియ ప్రత్యేక గీతంలో కనిపించారు. 65 కోట్ల బ్జడెట్‌తో రూపొందిన ఈ సినిమాను సూర్య, జ్యోతిక నిర్మించారు. మే 1న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం తెలుగులో మిశ్రమ స్పందనలను అందుకోగా.. తమిళంలో మాత్రం సూపర్‌హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం ఈ చిత్రం ఓటీటీ వేదిక నెట్‌ప్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర విషయాన్ని పంచుకున్నాడు దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు. నాలుగు నెలల్లో 'రెట్రో' సిరీస్ వెర్షన్ విడుదల చేయాలని తాను ఆలోచిస్తున్నట్లు సుబ్బరాజు ప్రకటించారు. ఈ ఎక్స్‌టెండెడ్ వెర్షన్‌లో కేవలం తొలగించిన సన్నివేశాలు మాత్రమే కాకుండా, అనేక భావోద్వేగపూరిత సన్నివేశాలు మరింత వివరంగా ఉండేలా ప్లాన్ వేస్తున్నానని ఆయన తెలిపారు. అయితే, ఈ విషయంలో నెట్‌ప్లిక్స్ సుముఖంగా లేదని, అందుకే వారితో చర్చలు జరుపుతున్నానని సుబ్బరాజు పేర్కొన్నారు. 'రెట్రో'ను కొన్ని ఎపిసోడ్‌లుగా తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నానని, ఒక్కో ఎపిసోడ్ సుమారు 40 నిమిషాలు ఉండేలా చూస్తున్నానని చెప్పారు. హాస్యం, ప్రేమ, యాక్షన్ వంటి అంశాలను ఒక్కో ఎపిసోడ్‌లో హైలైట్ చేయాలనేది తన ఆలోచన అని సుబ్బరాజు వెల్లడించారు.